
కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం 25 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 174, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## రెండు రోజుల్లో...
# శ్రీలంక పార్లమెంటు రద్దు



**శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య**
**సిరిమావో తరవాత రెండో మహిళా ప్రధాని**

కొలంబో సెప్టెంబర్ 24(నిఘా న్యూస్) శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994-2000) తర్వాత శ్రీలంకలో ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత ..మిగతా 2లో



2

## ప్రకాష్‌రాజ్‌ను హెచ్చరించిన పవన్

**తిరుమల లడ్డు వ్యవహారంలో క్షమించమన్న కార్తి**

## మూసీ కబ్జాదారులకు...
# 16,002 డబుల్ ఇళ్లు

### ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు

- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు గుర్తింపు
- నేడు ఇంటింటికి వెళ్లి వివరించనున్న అధికారులు
- పూర్తిస్థాయి అవగాహన కల్పించిన తరువాతనే కూల్చివేతలు
- నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్ సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్) హైదరాబాద్ మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు. ఈ క్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు ..మిగతా 2లో




## పాలనలో వేగం...
# పౌర సేవలు సులభతరం

**రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా త్వరగా సేవలు**
**అందుకు అనగుణంగా ప్రణాళికలు**
**ఆర్‌టిజిఎస్‌ను సందర్శించిన చంద్రబాబు**

అమరావతి సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్) రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా త్వరగా సేవలను అందించాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజలకు సంబంధించిన మాస్టర్ డేటాను అన్ని శాఖలు యాక్సిస్ చేసుకుని సత్వర సేవలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఆధార్, వాక్సినేషన్ డాటా, స్కూల్ అడ్మిషన్, రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమేటిక్‌గా అందే అంశంపై చర్చించారు. సచివాలయంలోని మొదటి బ్లాకులో రియల్ టైం గవర్నెన్స్ సెంటరును సీఎం చంద్రబాబు ..మిగతా 2లో

## రాజ్యసభకు కృష్ణయ్య రాజీనామా

**ఎనిమిదికి పడిపోయిన వైసిపి రాజ్యసభ సభ్యుల సంఖ్య**



2

## సిద్ధరామయ్యపై విచారణ సమర్థనీయమే

**ముడా విచారణపై గవర్నర్ నిర్ణయానికి హైకోర్టు సమర్థన**



బెంగుళూరు సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్) కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను విచారించాలని గవర్నర్ థావర్ చాంద్ గెహ్లాట్ చేసిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ..మిగతా 2లో

# సిగ్గు మానం లేని మంత్రి శ్రీధర్ బాబు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కాళ్లు మొక్కి కండువా కప్పిన సన్నాసి ఎవడో చెప్పండి
- హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు
- సీఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు
- కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసులుబాటు
- మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్ సెప్టెంబర్ 24(నిఘా న్యూస్) హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా పేక మేడలా కూల్చివేయ బడిరది. తిరుపతి రెడ్డి క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా వీరీ విషయంలో నోరు మెదపలేదు. వాల్టా అనుకుంటా ఏకంగా వీరికు 30 రోజుల టైం ఇచ్చింది. కోర్టులో స్టే సంపాదించుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల ..మిగతా 2లో

# పొన్నవోలు మదమెక్కి మాట్లాడుతున్నారు

- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరిక
- ప్రకాశ్ రాజ్ నీతులు చెప్పడం మానండి
- ధర్మారెడ్డి ఎక్కడ పారిపోయారో తెలీదు
- ధర్మానికి అపచారం జరిగినప్పుడు హిందువులు గొంతెత్తాలి
- విజయవాడ కనకదుర్గమ్మ చెంత పవన్ ఆవేదన




విజయవాడ సెప్టెంబర్ 24(నిఘా న్యూస్) సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘాటుగా హెచ్చరించారు. తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి.. లేకుంటే మౌనంగా ఉండాలంటూ వైసీపీ నాయకులకు చురకలంటించారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరన్నారు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుందని, ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలని చెప్పారు. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదల్కెందని చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్ విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలో మెట్లను శుభ్రం చేశారు. ఆ తర్వాత మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మెట్ల పూజ చేశారు. అనంతరం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విరీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలోని సగటు హిందువుకు వేరే మతం, వ్యక్తి విరీద ద్వేషం ఉండదు. సనాతన ధర్మం పాటించే వ్యక్తులు ఇతర మతాలను గౌరవిస్తారు. వైసీపీ పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని ..మిగతా 2లో




## కోర్టుకు హాజరు కావాలని...
# రేవంత్‌కు నోటీసులు

**ఓటుకు నోటు కేసులో**
**16న హాజరు కావాలని ఈడీ కోర్టు తాఖీదు**

హైదరాబాద్ సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓటుకు నోటు కేసులు చిక్కులు తప్పేలా లేవు. ఈ కేసులో పెద్ద ఎత్తున అక్రమ నగదు చెలామణి జరిగిందని ఈడీ నమోదు చేసిన కేసులో ఆయనకు సమన్లు జారీ అయ్యాయి. వచ్చే నెల పదహారో తేదీన కోర్టు ఎదుట హాజరు కావాలని రేవంత్ రెడ్డి సహా నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో విచారణకు నిందితులు అందరూ డుమ్మా కొడుతున్నారు. మంగళ వారం జరిగిన వాయిదాకు కేవలం మత్తయ్య మాత్రమే హాజరయ్యారు. దీంతో కోర్టు నిందితలందరూ ..మిగతా 2లో



## మహిళలకు నెలసరి సెలవులు
# తప్పనిసరి

2

**ఐక్యరాజ్య సమితిలో గళమెత్తిన ప్రియదర్శిని**
**కర్ణాటకలో ఏడాదికి ఆరు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం**
**ఒడిశాలో ఒకరోజు సెలవు ప్రకటించిన ప్రభుత్వం**

# భారత్ చైనాల మధ్య నలిగిపోదలచుకోలేదు

**మేము స్వతంత్రంగా ఉండాలనుకుంటున్నాం**
**ఎవరో ఒకరి పక్షంలో చేరదల్చుకోలేదు**
**శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే**

కొలంబో సెప్టెంబర్ 24(నిఘా న్యూస్) భారత్-చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వెల్లడిరచారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చిచెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా ..మిగతా 2లో



## రాష్ట్ర పండువగా పోలేరమ్మ జాతర, కన్యాకా పరమేశ్వరి ఉత్సవాలు



- తిరుమల లడ్డూ వివాదం ముగిసిన అంశం
- సిట్ దర్యాప్తులో నిజాలు వెల్లడవుతాయి
- త్వరలో టీటీడీ పాలకమండలి నియామకం
- అన్ని ఆలయాల్లో నాణ్యమైన సరుకులతో ప్రసాదాలు
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

2

# పొన్నవోలు మదమెక్కి మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి...

చెబితే అపహాస్యం చేసేవారు. హైందవ ధర్మాన్ని కాపాడతామని సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి బాధ్యత తీసుకు న్నారు. అపవిత్రం జరిగిందంటే బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలి. నాపై విమర్శలు కాదు అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు విరీ బాధ్యతేంటి?. లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. సాటి హిందువులు తోటి హిందువులను దూషించడం మంచి పద్ధతి కాదు. బాధ్యత తీసుకున్న వాళ్లనే నేను నిందిస్తున్నా. ఇప్పటికీ వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నిత అంశాలపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. తిరుమల లడ్డూపై ఆయన ఢిల్లీలో మాట్లాడారు. ఇలాంటి పరిస్థితుల్లో మౌనం దాటి పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైసీపీ నాయకులకు చెబుతున్నా సనాతన ధర్మం జోలికి రావద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి. లేకపోతే సంబంధం లేదని చెప్పండి. అంతేగాని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నా. పొన్నవోలు కూడా హిందువే. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం. అపవిత్రం జరిగినప్పుడు మాట్లాడితే తప్పా అని ప్రశ్నించారు. నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా చెబుతున్నా విరీరంటే మాకు గౌరవం ఉంది. సున్నిత అంశాలపై విషయం తెలుసుకుని మాట్లాడాలి. సెక్యులరిజం అంటే సనాతన ధర్మానికి విఘాతం కలిగినా నోరు మూసుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఇస్లాం, క్రిష్టియన్ మతాల్లో ఇలాగే జరిగితే ఊరుకుంటారా వారిని నోరుమూయించగలారా అన్నది ఆలోచించాలన్నారు. ప్రకాశ్‌రాజ్‌తో పాటు అందరికీ చెబుతున్నా విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి. లేకుంటే మౌనంగా ఉండండి. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదల్కెంది. విచారణకు రావాలంటే సుబ్బారెడ్డికి రికార్డులు ఇవ్వాలట. విరీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మాకు రికార్డులు ఇచ్చారా, ధర్మారెడ్డి ఎక్కడో కనిపించట్లేదు. తిరుమలను ఇష్టారాజ్యంగా మార్చేశారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరు. ఈ నేల అన్ని మతాలను గౌరవించేది. ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలి' అని పవన్ కల్యాణ్ అన్నారు. సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదు. కనకదుర్గమ్మ రథం సింహాలు మాయమైతే వైసీపీ నేతలు అపహాస్యం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి మతం పుచ్చుకున్నారా లేదా నాకు తెలీదు. జగన్‌ను నేను ఎత్తి చూపడం లేదు. విరీ సమయంలో జరిగిన అపచారంపై స్పందించాలని అన్నారు. సెక్యులరిజం అన్ని వైపుల నుంచి రావాలన్నారు. సాటి హిందువులు తోటి హిందువులను తిట్టడం ఆక్షేపణీయమన్నారు. మసీదులో చిన్న అపచారం జరిగితే ఇలాగే మాట్లాడతారా.. హిందువుల పట్ల ఎలా మాట్లాడతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యులరిజం టూవే.. ఒన్ వే కాదు.. ప్రకాష్ రాజ్ అంటే గౌరవం ఉంది.. కానీ ఆయన సరిగా మాట్లాడాలి. సనాతన ధర్మంపై దాడి జరిగినప్పుడు మాట్లాడకూడదా. మేం చాలా బాధపడ్డాం.విరీకు ఇదంతా హాస్యం కావచ్చు. మాకు ఇదంతా చాలా బాధను కలిగించింది. ఇష్టానికి సనాతన ధర్మం పై మాట్లాడుతున్నారు. విరీరు సరస్వతీ దేవి, దుర్గాదేవిలపై జోకులు వేస్తారా. సనాతనధర్మ రక్షణ అనేది గుడికెళ్ళే ప్రతీ హిందువు బాధ్యత కాదా. పొన్నవోలు మదమెక్కి మాట్లాడుతున్నారు. నా విరీద కోర్టులో కేసులేసుకోండి.. సనాతన ధర్మం గురించి మాట్లాడితే రోడ్లవిరీదకు లాగుతాం' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ధర్మారెడ్డి హిందువా బిడ్డ చనిపోయిన పదకొండు రోజుల్లోపు గుడికి వచ్చేస్తారా. ఇస్లాం, ముస్లింలకు జరిగితే ఇలాగే ఉంటారా. సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తే చనిపోవడానికి సిద్ధం నేను. విరీ ప్రభుత్వాన్ని పడకొట్టిన మేము ఏవిరీ చేయలేం అనుకుంటున్నారా. విరీ మౌనంతో తరాలు నాశనం అయిపోతాయి. భారతదేశపు సినిమా అభిమానులు అందరూ హిందువులు కాదా. ఇస్లాం విరీద గొంతెత్తితే రోడ్ల విరీదకు వచ్చి కొడతారని విరీకు భయం. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా సైలెంట్‌గా ఉండాలి. మాట్లాడితే చాలా మంచిగా మాట్లాడాలి. నిన్న సినిమా ఫంక్షన్ లో లడ్డు గురించి మాట్లాడారు, అంటూ పవన్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.



## మూసీ కబ్జాదారులకు... 16,002 డబుల్ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి...



లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసీ ఒడ్డున కూల్చివేతలకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. యాక్షన్ ప్లాన్ పై సవిరీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రాపాలి పలువురు అధికారులు భేటీ అయ్యారు. మూసీపై 13వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మూసీ నివాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూసీని ఆక్రమించి ఉన్న నిర్మాణాల తొలగింపు బాధ్యత హైడ్రాకు అప్పగించింది. ఈ క్రమంలో కూల్చివేతల సందర్భంగా నివాసితులు నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టింది అధికార యంత్రాంగం. ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా కల్పించిన తర్వాత, హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగనున్నాయి. కాగా నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలుచోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.

## ప్రకాష్‌రాజ్‌ను హెచ్చరించిన పవన్

### తిరుమల లడ్డు వ్యవహారంలో క్షమించమన్న కార్తి

**అమరావతి సెప్టెంబర్ 24(నిఘా న్యూస్)** తిరుమల లడ్డూపై నటుల వ్యాఖ్యలకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేయడంతో వారు సర్దుకుంటున్నారు. తాజాగా మంగళవారం పవన్ నటుడు ప్రకాశ్ రాజ్, కార్తీలపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో వారు వెంటనే స్పందించి తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. ప్రస్తుతం తాను విదేశాల్లో ఉన్నానని, ఇండియాకు వచ్చాక పవన్ కల్యాణ్ ప్రశ్నలకు సమాధానమిస్తానని ప్రకాశ్ రాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్, ఇప్పుడే విరీ ప్రెస్‌విరీట్ చూశా. నేను చెప్పిన దాన్ని విరీరు అపార్థం చేసుకున్నారు. ప్రస్తుతం నేను విదేశాల్లో షూటింగ్‌లో ఉన్నా. ఈ నెల 30 తర్వాత ఇండియాకు వచ్చి విరీ ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా ఈలోగా విరీకు వీలుంటే నా ట్వీట్‌ను మళ్లీ చదవండి. అర్థం చేసుకోండని పేర్కొన్నారు. ప్రకాశ్‌రాజ్, విషయం తెలుసుకుని మాట్లాడండి. సున్నితాంశాలపై నటుడు ప్రకాశ్‌రాజ్ విషయం తెలుసుకుని మాట్లాడాలి. ఆయనతో పాటు అందరికీ చెబుతున్నా విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు అని పవన్ వ్యాఖ్యానించారు.తిరుమల శ్రీనువాసుడి లడ్డూ ప్రసాదం కల్తీ వివాదంలో మద్దతు పలకకుండా అపహాస్యంగా మాట్లాడిన వారినూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మండిపడ్డ సంగతి తెలిసిందే. ఇకపోతే సోమవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన సత్యం సుందరం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కార్తి లడ్డూ విషయం సెన్సిటివ్ అని, ఇప్పుడు ఆ విషయం మనకొద్దని యాంకర్‌కు సమాధానం ఇచ్చారు. దీనిపై మంగళవారం పవన్ కల్యాణ్ స్పందించారు. 'కుదిరితే మద్దతు పలకండి, కానీ హిందూ ధర్మాన్ని అపహాస్యం చేయొద్దు' అంటూ కార్తీకి కౌంటర్ ఇచ్చారు. దీంతో కార్తీ స్పందించారు. పవన్ కళ్యాణ్ విరీకు నా క్షమాపణలు అంటూ ట్వీట్ చేశారు కార్తీ. పవన్‌కల్యాన్ సర్ విరీరంటే నాకు ఎంతో గౌరవం ఉంది. నేను అనుకోకుండా మాట్లాడిన మాటల్లో ఇలా అపార్థాలు ఏర్పడినందుకు నేను క్షమాపణ కోరుతున్నా. నేనూ వేంకటేశ్వర స్వామికి భక్తుడినే. ఎల్లప్పుడూ మన సంప్రదాయాలను గౌరవిస్తాను అని కార్తీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రెండు రోజుల్లో... శ్రీలంక పార్లమెంటు రద్దు

మొదటి పేజీ తరువాయి...

హరిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ కి చెందిన 54 ఏళ్ల హరిణి అమరసూర్యతో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరు నేతలను క్యాబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన క్యాబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను కేటాయించారు. అధ్యక్ష ఎన్నికల అనంతరం అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి నిన్న రాజీనామా చేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్శిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పీపీకి చెందిన ఎంపీలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలన విజయం సాధించి శ్రీలంక నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండు రోజుల్లో రద్దు చేస్తామని ఆయన సోమవారం వెల్లడిరచడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంటు ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రాష్ట్ర పండువగా పోలేరమ్మ జాతర, కన్యాకా పరమేశ్వరి ఉత్సవాలు

**అమరావతి సెప్టెంబర్ 24(నిఘా న్యూస్)** త్వరలోనే టీటీడీ పాలకమండలి నియామకం జరుగుతుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడిరచారు. మంగళవారం విరీడియాతో మాట్లాడుతూ బోర్డు నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారన్నారు. టీటీడీ పాలకమండలితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 27 వేల దేవాలయాల పాలకమండళ్లను త్వరలోనే నియమిస్తామని ప్రకటించారు. లడ్డు వివాదం ముగిసిన అంశం అని, తదుపరి సిట్ దర్యాప్తు నిర్వహిస్తుందని తెలిపారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత విజిలెన్స్, సిట్ నివేదికలపై ప్రభుత్వం పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తిరుమల ఆలయంతో పాటు రాష్ట్రంలోని 7 ప్రధాన ఆలయాల్లో సోమవారం శాంతి హెూమం, సంప్రోక్షణ కార్యాక్రమాలను నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని మిగతా ఆలయాల్లో కూడా శాంతి హెూమం, సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించామని అన్నారు. నాణ్యమైన ముడి సరుకులతో శ్రీవారికి ప్రసాదాలు సమర్పించాలని ఇప్పటికే సీఎం ఆదేశించారన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో నెయ్యితో పాటు ముడి సరుకులను పరిశీలించి, నాణ్యతని పరిశీలించాకే వినియోగించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సవిరీక్ష నిర్వహించామని శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడిరచారు. వెంకటగిరి పోలేరమ్మ జాతర, కన్యాకా పరమేశ్వరి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో ఈ అంశాన్ని చంద్రబాబు ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం సాయంత్రం లోపు అందుకు సంబంధించిన జీవోను జారీ చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. సచివాలయంలో ముఖ్యమంత్రి డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్హా, ఐజీ లా అండ్ ఆర్డర్ శ్రీకాంత్, ఏపీఎస్పీ డీఐజీ బీ.రాజా కుమారిలతో సమావేశమయ్యారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై సిట్ ఏర్పాటు, అనంతపురంలో రథం దగ్ధం, తాజా శాంతి భద్రతల అంశాలపై సీఎం చర్చించినట్లు తెలుస్తోంది. మరి కాసేపట్లో సిట్‌లో ఎవరెవరు ఉండనున్నరో వెల్లడిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. మరోవైపు ఇదే అంశంపై సోమవారం రాత్రి సీఎం చంద్రబాబుతో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ చీఫ్ లడ్హా సమావేశమై చర్చించారు.

## కోర్టుకు హాజరు కావాలని... రేవంత్‌కు నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ తెలగుదేశం పార్టీలో ఉన్నప్పుడు నామినేటెడ్ ఎమ్మెల్సీగా ఉన్న స్టీఫెన్‌సన్‌కు డబ్బులు ఎర చూపారని తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆ కేసులో ఆయన చాలా రోజు పాటు జైల్లో ఉండి బెయిల్ తెచ్చుకున్నారు. అలా డబ్బులు ఎర చూపిన సమయంలో రూ. యాభై లక్షలు రేవంత్ దగ్గర బ్యాగులో ఉన్నాయి. దీంతో నగదు అక్రమ చెలామణి చేశారని ఏసీబీ ఈడీకి కేసు రిఫర్ చేసింది. ఈ అంశంపై ఈడీ కూడా కేసు నమోదు చేసింది. ఏసీబీ నోదు చేసిన కేసులో విచారణ జరుగుతోంది. రేవంత్ రెడ్డి సీఎం అయినందున ఆ కేసును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి వేసిన పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించింది. అయితే ఈ కేసు దర్యాప్తు, విచారణ విషయంలో రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేసింది. ఇదే కేసులలో ఈడీ దాఖలు చేసిన కేసులో విచారణ నెమ్మదిగా సాగుతోంది. కోర్టుకు నిందితులు సరిగ్గా హాజరు కావడం లేదు. ఈ కేసులో మధ్యవర్తిగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రైస్తవ మత ప్రచారకర్త జెరూసలేం మత్తయ్య మాత్రం అటు ఏసీబీ కేసులోనూ ఇటు ఈడీ కేసులోనూ రెగ్యులర్ కోర్టుకు హాజరవుతున్నారు. ఇతరులు ఎవరూ హాజరు కాకుండా..హాజరు మినహాయింపు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో కోర్టు వచ్చే నెల పదహారో తేదీన నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎం పొజిషన్‌లో ఉన్నందున కోర్టుకు హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. ఆయన తరపున లాయర్ హాజరయ్యేలా ఈడీ కోర్టులోనో లేకపోతే హైకోర్టులోనే పిటిషన్ వేసే ఆలోచన చేస్తున్నట్లుగా ఉంది. గతంలో ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఆయనపై నమోద్కెన సీబీఐ, ఈడీ కేసుల్లో కూడా కోర్టుకు హాజరు కాలేదు. సీఎం బాధ్యతల కారణంగా ఆయన మినహాయింపు కోరుకున్నారు.

## మహిళలకు... నెలసరి సెలవులు తప్పనిసరి

**న్యూయార్క్ సెప్టెంబర్ 24(నిఘా న్యూస్)** నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడిరచారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు.రెండోసారి ఐరాస సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే, ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐరాస సదస్సులో తొలిసారి ఈ విషయం గురించి ప్రస్తావించానని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలుచేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని కోరారు. తన పోరాటం వెనక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడిరచారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఇదిలాఉంటే స్వాతంత్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని వెల్లడిరచింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెలా తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది.

## సిగ్గు మానం లేని మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి...

రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా విరీకు మాత్రమేనా బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడుని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం. అధికారంలో లేం విరీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును అతి




తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. విరీవోడు అంటున్నవ్ కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు.? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు.చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## పాలనలో వేగం... పౌర సేవలు సులభతరం




మొదటి పేజీ తరువాయి...

సందర్శించారు. అధికారంలోకి వచ్చాక తొలిసారి ఆర్టీజీఎస్ విభాగానికి ముఖ్యమంత్రి వెళ్లారు. అధికారంలోకి వచ్చాక సెక్రటేరియేట్‌లో ఓ విభాగాన్ని తొలిసారి సీఎం సందర్శించారు. 2014-19 మధ్య కాలంలో ఆర్టీజీఎస్ విభాగంలో చంద్రబాబు తరుచూ సవిక్షలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో నామ మాత్రంగా ఆర్టీజీఎస్ వ్యవస మారింది. ఆర్టీజీఎస్ సెంటర్‌లో సీఎస్, డీజీపీ సహా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. పౌరసేవలను సులభతరం చేయడం.. పాలనలో వేగం పెంచడంపై సమావేశంలో చర్చించారు. పారిశుద్ధ్యం, ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పంట కాలువల నిర్వహణ, అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ వంటి అంశాల్లో రియల్ ట్కెం గవర్నెన్స్ ద్వారా తీసుకోదగిన చర్యలపై చర్చించారు. సీసీటీవీ కెమేరాలు, డ్రోన్లు వంటి వాటి ద్వారా డేటా విశ్లేషణ, ప్రభుత్వ సేవల అందజేత, నాణ్యతపై సమావేశంలో చర్చించారు. రియల్ ట్కెంలో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని సీఎం తెలిపారు. రియల్ ట్కెం గవర్నెస్ ద్వారా పౌర సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## రాజ్యసభకు కృష్ణయ్య రాజీనామా

హైదరాబాద్ సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్) వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేయగా రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు. ఆర్ కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ సెక్రటరీ బులిటెన్ విడుదల చేశారు. పదవీకాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయడం గమనార్హం. ఇటీవలే వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణలు తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో గతంలో 11మంది వైసీపీ తరపున ఎంపీలు ఉండగా మొత్తం ముగ్గురు రాజీనామాలు చేశారు.ముగ్గురు రాజీనామా చేయడంతో వైసీపీ రాజ్యసభ ఎంపీల సంఖ్య 8 కి పడిపోయింది.

## సిద్ధరామయ్యపై విచారణ సమర్థనీయమే

మొదటి పేజీ తరువాయి...

ఈ కేసులో తీర్పును ఇచ్చింది. గవర్నర్ గెహ్లాట్ వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని, ఆయన పూర్తిగా మెదడు పెట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. అందుకే సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని హైకోర్టు తెలిపింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సుమారు 14 సైట్లను అక్రమ రీతిలో సీఎం సిద్దరామయ్య భార్యకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో సీఎం సిద్దును విచారించాలని గవర్న్ గెహ్లాట్ ఆదేశాలు ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 218 ప్రకారం.. సీఎంను విచారించే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తన ఆదేశాల్లో తెలిపారు. సిద్దరామయ్య తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, ప్రొఫసర్ రవివర్మ కుమార్ వాదించారు. ఇక గవర్నర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ షెట్టి తమ వాదనలు వినిపించారు.

## భారత్ చైనాల మధ్య నలిగిపోదలచుకోలేదు

మొదటి పేజీ తరువాయి...

సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకొనే పరిస్థితులకు కొలంబో వీల్కెనంత దూరంగా ఉంటుందని తేల్చిచెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్-చ్కెనాతో సంబంధాలను ఎన్‌పీపీ ప్రభుత్వం బ్యాలెన్స్ చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది. భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదారులం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్‌విచ్ వలే నలిగి పోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్-చ్కెనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడంలేద. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్‌పీపీ ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తున్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నామని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడిరచారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ శ్రీలంక సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల అధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజనకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టిపెడతామని పేర్కొన్నారు.



గీతంలో డిగ్రీ పూర్తి చేసిన సారణి తొలి నుంచి తెలుగు పాటల పై ఆసక్తి పెంచుకుంది. దినిలో భాగంగా పాటల సాధన చేసి స్టార్ మేకర్ యాప్ లో తన తెలుగు పాటలను ఆడియో, వీడియో ద్వారా వినిపించి ప్రతిభ కనబరచుకుంది. యూట్యూబ్ ఛానెల్ లో కూడా అప్‌లోడ్ అయి ఉన్నాయి. ఇది తనకు రెండవది అని మొదటిది మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు కూడా బంగారు పతకం, జాతీయ చిహ్నం ట్రోఫీ వోచ్చాయని తెలిపారు.

*–హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):*

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు



**ఉప్పల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ఆల్వాల్ ప్రాజెక్టు ఉప్పల్ సెక్టార్ పరిధిలోని విజయపురి కాలనీలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారిని స్వాతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు రక్తహీనత లేకుండా ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో వివరించారు. కౌమర దశలో ఉన్న కిశోర బాలలు పాలిచ్చే తల్లులకు అనుబంధ ఆహారం ఏడు నెలల పిల్లల వరకు ఎలాంటి పౌష్టికాహారం తీసుకుంటే మంచిదని వివరించారు. కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, సీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటరమణ, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సౌశీల్య రాణి, పీహెచ్ఎన్ కరుణశ్రీ, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తల్లులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### జల్పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జల్పల్లి కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా జల్ పల్లి పురపాలక సంఘ పరిధిలో శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్నటువంటి చెత్త ను తొలగించి మొక్కలు నాటే కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. స్వచ్ఛత అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెత్తను వేరువేసి పరిశుభ్రం చేశారు. పరిశుభ్రత స్వచ్ఛత, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాణి రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు డాక్టర్ శివ తేజ,పావని వారి సిబ్బంది,మున్సిపల్ ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు హరినాథ్,శ్రీను,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును.. వేగవంతం చేసిన తెలంగాణ జన సమితి

### జన సమితి హైదరాబాద్ అధ్యక్షులు ఎం.నరసయ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి తెలంగాణ జన సమితిని బలోపేతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సభ్యత నమోదు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కింది స్థాయిలో పార్టీ కార్యకర్తలను చేర్పించడానికి కృషి చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర ప్లీనరీ సమావేశం నాటికి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సభ్యత నమోదు కార్యక్రమం పూర్తి చేసుకుని నగర ప్లీనరీ జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్ కార్యదర్శి మధు,కోశాధికారి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి ,లక్ష్మణ్, లీగల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్ నాయకులు హనుమంతు గౌడ్, రసూల్, గోవింద్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన అమిత్ గర్గ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, దిల్సుక్ నగర్ నగర్ సాయి బాబా దేవాలయం చేర్మెన్ మల్లయ్య లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

*–ఉప్పల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):*

# ప్రజల అవసరాలకు అనుగుణంగా సుపరిపాలన

### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవింద రావు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 24 (నిఘా న్యూస్):** గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు తెలిపారు. పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు సోమవారం హిరమండలం మండలం గొట్ట గ్రామంలో ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ,అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి,అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత అనిపించుకున్న కూటమి ప్రభుత్వం. ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 100 పైగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించమన్నారు. వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే,మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7 వేల చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలో గ్రామాభివృద్ధికి, పరిశుభ్రతకు చేయూత నిచ్చా మన్నారు. గడిచిన వంద రోజులలో వరద బాధితులకు తక్షణమే ఆదుకునే ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండలం ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల డిమాండ్ పరిష్కరించాలి

- **టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,**
- **ఇన్చార్జి దీపా దాస్ మున్సి కి వినతిపత్రం అందజేసిన సంఘం ప్రతినిధులు**



రామంతాపూర్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్): ముదిరాజుల డిమాండ్లతో కూడిన కూడిన వినతి పత్రాన్ని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపా దాస్ మున్సి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లను రాష్ట్ర ముదిరాజ్ సంఘం కె జగన్మోహన్రావు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ సంఘం ఉద్యమాలు చేయగా 12 సంవత్సరాలు తర్వాత సుప్రీంకోర్టు తుది తీర్పు ఇచ్చిందని వివరించారు. ముదిరాజులను బిసి ఏ గ్రూపులోకి మార్చిన విషయం ఏపీ బీసీ కమిషన్ తెలంగాణ కమిషన్ ను కోర్టు ఆదేశించిందని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరం అయిన రాష్ట్ర ప్రభుత్వం పెట్టించుకోలేదని తెలిపారు. ముదిరాజులు విద్య ఉద్యోగ రంగాలలో చాలా నష్టపోయారని పేర్కొన్నారు.అన్ని రంగాలలో చాలా నష్టపోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వమైన సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి విద్యా ఉద్యోగ రంగాలలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్, బుర్ర మహేందర్ ముదిరాజ్, కాళీ ఈశ్వరుణ్ ముదిరాజ్, డి నరసింగరావు ముదిరాజ్,కనకయ్య ముదిరాజ్, గణేష్ ముదిరాజ్ లక్ష్మణ్ ముదిరాజ్, విశ్వేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని హబ్సిగూడ డివిజన్, వెంకట్ రెడ్డి నగర్ కు చెందిన రాము అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి మంగళవారం ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు.**

*–ఉప్పల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):*

## పాకాలలో ఉచిత వైద్య శిబిరం

### పాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డి



**చంద్రగిరి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో మంగళవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పాకాల పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కుటుంబ సభ్యులకు ఆస్టర్ నారాయణద్రి, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ యాజమాన్యం వారు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును పాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డి, సర్పంచ్ కస్తూరి ప్రారంభించారు. పాకాల పంచాయతీ ఇ.ఓ మోతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాకాల పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్,వాసన్ ఐ కేర్ హాస్పిటల్ యాజమాన్యం వారు ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. మెడికల్ క్యాంప్ లో భాగంగా పంచాయతీ కార్మిక సిబ్బందికి బీపీ,షుగర్,బ్లడ్ టెస్ట్,కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ కనకరాజ్,పాకాల టౌన్ ప్రెసిడెంట్ డి.మోహన్ నాయుడు, రావిళ్ళ మోహన్,టిడిపి నాయకులు మోహన్,రాజన్,ఇలియాజ్, గుణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ జోన్ ఐద్వా మహాసభలు

### ఐద్వా నూతన కార్యవర్గం ఎన్నిక



**ఉప్పల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ జోన్ 3వ మహాసభ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం వినోద జెండా ఎగరవేశారు. మహాసభ ప్రారంభించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి ఎన్ సృజన, ఎం వినోద మాట్లాడుతూ మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీని అమలు చేయాలని ఆరు గ్యారెంటీలు ఉచిత బస్సు మహిళలకు ఉపయోగపడింది, కానీ బస్సుల సంఖ్య పెంచాలని, కరెంట్ బిల్లు జీరో అందరికీ కాలేదని, అర్హులైన వారందరికీ కావాలి గ్యాస్ సిలిండర్ల బ్యాంకులలో పడక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం 2500 ఊసే లేదు. కొత్త పింఛన్లు రాక పెంచిన పెన్షన్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి హామీలను నిలబెట్టుకోవాలని ఐద్వా విజ్ఞప్తి చేసింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నూతన కమిటీ 11 మంది తో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు ఆర్.ఊర్మిళ ప్రధాన ఎన్ పద్మ, కోశాధికారి డి గాయత్రి, ఉపాధ్యక్షులు జె సుగుణ, ఎం.అంజమ్మ, సహాయ కార్యదర్శిలు జి.విజయభాను, వి.అనసూర్య,కమిటీ సభ్యులు డి.మేరీ, కేసీదేవి, ఎం.విజయలక్ష్మి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉత్తమ పోస్ట్ మెన్.. గంగరాజు యాదవ్ కు ఘన సన్మానం

- **పోస్ట్ మెన్ కు కొత్త సైకిల్ ను అందజేసిన పద్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**



**నల్లకుంట, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తమ కాలనీలో గత కొన్ని ఏళ్లుగా ఉత్తరాలను బట్వాడా చేస్తూ ఉత్తమ సేవలందిస్తున్న నల్లకుంట తంతి తపాలా శాఖ పోస్ట్ మాన్ ఎం.గంగరాజు యాదవ్ ను పద్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మంగళవారం కాలనీలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రామలింగేశ్వరరావు, ప్రతినిధులు శ్రీనివాస్ రంగాచార్యులు, వివి రావు, కేశవ్ రావు, టి పద్మారావు, ఎం రూపేందర్ (జిపి ఫర్ హెూమ్), గౌరీ శంకర్ లు పోస్ట్ మాన్ గంగరాజు యాదవ్, ఆయన సతీమణి మాధురిని శాలువాతో సత్కరించి అయోధ్య రాముడి చిత్రపటాన్ని బహూకరించారు. అదేవిధంగా పోస్ట్ మాన్ గంగరాజు యాదవ్ కు ఉత్తరాలను బట్వాడా చేయడానికి వీలుగా అసోసియేషన్ తరపున ఆయనకు కొత్త సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా పోస్ట్ మెన్ గంగరాజు యాదవ్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా పద్మ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఉత్తరాలను బట్వాడా చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ తంతి తపాల శాఖ ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తనను సన్మానించి కొత్త సైకిల్ ను అందజేసిన పద్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరానగర్ మెట్లగల్లిలో డ్రైనేజీ సమస్య పరిష్కారం



### రూ.68.8 లక్షల నిధులు మంజూరు రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**రామంతాపూర్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** రామంతాపూర్ ఇందిరానగర్ మెట్లగల్లిలో డ్రైనేజీ సమస్యకు చెక్ పడనుంది. ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.68.80 లక్షల నిధులను మంజూరు చేయించినందుకు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మొహమ్మద్ తాఫీక్, ఏ.బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిరిబాబు, ఉపేందర్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూస సత్తయ్య, జలీల్ పాషా మొగుడి లింగం, నామ రాజిరెడ్డి, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ బెస్త భాస్కర్ బిక్షపతి చారి, గరిక సుధాకర్, ఆదినారాయణ గౌడ్, జిమ్ సందీప్, భాస్కర్, సతీష్ గౌడ్, ముత్యాల జంగయ్య, శగా శ్రీధర్ జిల్లు మహిళా కాంగ్రెస్ నాయకులు గాయత్రి, అంబికా, యువజన కాంగ్రెస్ నాయకులు స్వామి, మహ్మద్ షకీల్, బుల్లెట్ అశోక్, విశాల్, పూస బాలరాజ్, సుధాకర్, మధు, విజయ్, అరుణ్, సాయి, బెచ్చం యాదగిరి, ఇందానగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్య శిబిరం

### హాజరైన మేయర్ అమర్ సింగ్



**మేడిపల్లి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ శంకర్ నగర్ కాలనీ బండి సత్తయ్య కమ్యూనిటీ హాల్ నందు ప్రాంతీయ హెూమియోపతి పరిశోధన సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ అమర్ సింగ్, స్థానిక కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హెూమియో వైద్యంలో అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని, వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండి సతీష్, శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీరాములు, అసోసియేషన్ సభ్యులు రంగరాజు, శశి మోహన్ గుప్త, బుచ్చిబాబు, కూరపాటి నర్సింహ, నాగరాజు, కాలనీ వాసులు శ్రీకాంత్ పటేల్, సాయి సురేందర్, నరేష్, హెూమియో వైద్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డులో... స్వచ్ఛత హి సేవపై అవగాహన



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులో మంగళవారం స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులతో కలసి తడి చెత్త, పొడి చెత్త, ప్రజల చేత పరిశుభ్రత కోసం అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించిన వార్డు ఆఫీసర్ సుమలత, కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంత స్థలానికి కంపౌండ్ వాల్ ఏర్పాటు

## పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే



**పెబ్బేరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్ష ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరినీ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు అందరూ మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.కబ్జాకు గురైన పెబ్బేరు సంత స్థలానికి తాను కావలా దారుడుగా ఉండి 30 ఎకరాల 22 కుంటలకు దగ్గరుండి కంపౌండ్ వాల్ ఏర్పాటు చేయిస్తానని ఆయన అన్నారు. రైతు రుణమాఫీపై మాట్లాడి నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని లక్ష రుణమాఫీ చేస్తామని విడతల వారీగా అన్న దాతలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే విమర్శించారు. రైతు భీమా,రైతు భరోసా పథకాలను పక్కాగా అమలు చేసి రైతు శ్రేయస్సు ప్రభుత్వ శ్రేయస్సుగా నిలిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అప్పుడు గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీకి 69 వేల కోట్లు అప్పు చూయిస్తే కేవలం 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఆరు లక్షల 80 వేల కోట్ల రూపాయలను అప్పుగా చూపించి రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న గాంధీ జయంతి నుంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ డిజిటల్ రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు సైతం ఉంటుందని ఆయన వివరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అందించే తొమ్మిది రకాల రేషన్ సరుకులను అందించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అర్హతలైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు త్వరలోనే అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు.పెబ్బేరు పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాల బాగు చేస్తామని అభివృద్ధి చేసేందుకు తను ఎల్లవేళలా కృషి చేస్తానని పెబ్బేరు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎల్లవేళలా ఆదరించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఎమ్మెల్యే నాయిని



**వరంగల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల నగరానికి చెందిన కర్ణకంటి రామకృష్ణాచారి గుండెకు కంతి ఏర్పడి తీవ్ర అనారోగ్య సమస్య వచ్చింది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్‌ను(ఓపెన్ హార్ట్ సర్జరి) జరిపి, కంతిని తొలగించారు. కాగా రామకృష్ణాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని వైద్య ఖర్చుల వివరాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ నుంచి లక్షా యాభై వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ మంగళవారం కలిసి కృతజతలు తెలిపారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు సాయం చేసేందుకు నేను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.

## క్రీడల్లో రాణిస్తే అంతర్జాతీయ గుర్తింపు

### ఎస్ జిఎఫ్ఐ నిర్వహణ కార్యదర్శి అనంతయ్య



**తాండూరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పట్టుదల, అంకిత భావం, క్రమశిక్షణతో క్రీడల్లో రాణించి, విజయాలు సాధిస్తే ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహణ కార్యదర్శి అనంతయ్య స్పష్టంగా వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ పర్యవేక్షణలో, జోనల్ సెక్రెటరీ జె.అంబదాస్ నిర్వహణలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు కొనసాగుతున్న తరుణంలో ఎస్.జి.ఎఫ్. ఐ నిర్వహణ కార్యదర్శి అనంతయ్య, జోనల్ సెక్రెటరీ జె. అంబదాస్ మాట్లాడుతూ ఆటలలో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు భరోసా కల్పించారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవాటు అవుతుందని తెలిపారు. చదువుతోపాటు, ఆటల పోటీల అవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

## భగవంతుని చెంతకు చేర్చే.. మోక్ష సాధనం భాగవతం


### ముగిసిన భాగవత సప్తాహం





**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** భక్తున్ని భగవంతుని చెంతకు చేర్చే మోక్ష సాధనం భాగవతమని, కష్టసుఖాలకు అతీతమైన తీరాన్ని చేరడానికి భాగవత సారం అమృత ప్రాయమని ప్రముఖ అష్టావధాని కవిరాజు గంగుల నాగరాజు అన్నారు. విశ్రాంత తెలుగు ఆచార్యులు సరసకవి డాక్టర్ వైష్ణవ వేంకట రమణమూర్తి ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం కేంద్రంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగవతసప్తాహంలో భక్తి రసాన్ని ప్రవహింప చేశారు. ఏడు పదుల వయసులో భాగవత సప్తాహం చేసి నేటి ధార్మిక సమాజానికి గొప్ప సందేశం స్పూర్తి అందించారని కొనియాడారు. భాగవత సప్తాహం కార్యక్రమంలో ప్రతిరోజు 150 మందికి పైగా భక్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో భాగవతాన్ని విని, జన్మ తరించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భాగవత సప్తాహ కార్యక్రమం రుక్మిణి కళ్యాణంతో ముగిసింది. ఇటువంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో నిర్వహించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మం భక్తి ఛానల్ ఆధ్యాత్మిక ప్రవచకులు పోలేపల్లి రమాదేవి, ఉపాధ్యాయ సంఘాలు, రమణమూర్తి శిష్యులు మాధవ రావు, రామకృష్ణ, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్య తృప్త దాస్, చాటకొండ శ్రీనివాసులు, సుధాకర్ రావు, సంజీవ, విప్ర నారాయణ, కృష్ణమూర్తి పుల్లయ్య, నాగరాజు ప్రసాదు, నాగేంద్ర ప్రసాద్, రమాదేవి ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు సుజాత, శ్రీదేవి, లలిత స్వాతి, రాణి, సప్న విజయలక్ష్మి, లక్ష్మీదేవి, వెంకట సుబ్బమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పాలు పండ్లు పంపిణీ



**గోకవరం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు, గర్భిణీలకు రొట్టెలు, పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిడెంట్ డాక్టర్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదుకు భారీ స్పందన



**వరంగల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** బిజెపి సభ్యత్వం నమోదు అభియాన్‌లో భాగంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మంగళవారం దేశాయిపేట, డాక్టర్స్ కాలనీ, స్నేహ నగర్, ఎల్బీ నగర్, బ్యాంక్ కాలనీ, మర్రి వెంకటయ్య కాలనీ, కొత్తవాడ మార్కండేయ వీధి, పేరుకవాడ, ఉర్సు కుమ్మరివాడ లలో సభ్యత్వ నమోదులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రక్ష బీజేపీ నే అన్నారు. రానున్న స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి సత్తా చాటడానికి, అలాగే రాష్ట్రంలో 2028లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి బూత్‌లో 200 పైగా మందితో సభ్యత్వ నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ సహ ప్రముఖ్ కాసు శిల్ప, రాష్ట్ర నాయకులు ఎర్రగోళ్ళ శ్రీనివాస్, భైరి మురళి కృష్ణ, బిజెపి జిల్లా నాయకులు మాచర్ల దీన్ దయాళ్, పెద్ది నవీన్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు విప్ప సుధాకర్, జన్ను సుబ్రహ్మణ్యం, సమ్మెట శ్రీనాథ్, తోట సురేష్, ముద్దసాని కృష్ణ, ఆకుతోట రాజు, కొంతాం సంగీత్, సిద్దోజి శీను, ముంద్రాతి వెంకటేశ్వర్లు, గుండ ప్రభాకర్, ముత్తినేని శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామం సెంటర్ 1కు చెందిన పులేందర్ కుటుంబాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం పరామర్శించారు.సోమవారం పులేందర్ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబం అధైర్య పడకూడదని కుటుంబానికి తను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. చిన్నారుల విద్యాభ్యాసం ఇందిరమ్మ ఇల్లు కుటుంబానికి కావాల్సిన అందే సదుపాయాలను ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో శ్రీ రంగపురం, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** రానున్న 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ మాట్లాడారు. జిల్లాలోని నదులు, వాగుల్లో ప్రవాహం పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాజ్ వే, వంతెనలపై నీరు ప్రవహించే చోట్ల పాదచారులు, వాహన చోదకులను నియంత్రించాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ నెం:08942-240557 ఏర్పాటు చేశామని, ప్రజలు అత్యవసర సమయంలో ఫోన్ చేయాలని, సిబ్బంది వెంటనే అప్రమత్తమై తగు సహాయం చేస్తారని అన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలని చెప్పారు. గండ్లు పడే అవకాశమున్న చెరువులు, కరకట్టలు, కాలువల పై నిఘా ఉంచి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అవసరం మేరకు వారిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మళ్లీ ఆదేశాలు ఇచ్చేంతవరకు వారి వారి పని చేస్తున్న కేంద్రాలను విడిచి ఎవరూ వెళ్ళరాదని, ప్రభుత్వ అధికారులకు సెలవులను పూర్తిగా రద్దు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ





**ములుగు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రానికి సమీపంలో గల జాగారం గ్రామం నందు మంగళవారం జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కాగా ప్రతి మండలం నుండి గెలుపొందిన టీంలను తీసుకోనడం జరిగిందని,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్పీ శబరీష్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గల యువత నైపుణ్యం తెలియాల్సి ఉందని,క్రీడలు ఉల్లాసానికి కాకుండా భవిష్యత్తుగా తీసుకోవాలని అన్నారు. క్రీడలలో యువత జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ములుగు జిల్లా యువతను పోలీస్ శాఖ కోరేది ఒకటేనని గ్రామాలలో గంజాయి అమ్మే వారు, సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని స్థానిక పోలీస్ ఎస్సై, సీఐ అధికారులకు అందజేయాలన్నారు. కాగా పోటీలో ఒక జట్టు గెలవాలంటే ఆ జట్టులోని సభ్యులందరూ కలిసికట్టుగా ఎలా పోరాడుతారో ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే యువత, ప్రజలు, పోలీస్ యంత్రాంగం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాడుతనే విజయం సాధించగలమని అన్నారు. ఈ డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను నాశనం చేస్తుందని దేశానికి వెన్నుముకైనా యువతను మరీ పట్టి పీడిస్తుందని దీన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పి శబరీష్ కోరారు. డ్రగ్స్ అమ్మేవారిపై అత్యంత కఠినంగా వ్యవహరించబడుతుందని, తెలియక డ్రగ్స్ సేవించేవారు ఉంటే వారిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు.మీ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ అమ్మేవారు, సేవించేవారి వివరాలు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరని, మీ మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని, ప్రభుత్వం తరఫున రివార్డును అందజేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ. మహేష్ గీతే, అదనపు ఎస్పీ. సదానందం, ములుగు డి.ఎస్.పి. రవీందర్, డిసిఆర్ బి, డిఎస్పీ రాములు, సీఐ ములుగు, సీఐ వెంకటాపురం, సిఐ పసర, జిల్లాలోని పలువురు ఎస్సై లు పాల్గొన్నారు.

# విద్యార్థుల చైతన్యం కోసం నైపుణ్య శిక్షణ

## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో విద్యార్థుల కోసం నిర్వహించిన యువత కోసం మేము సైతం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం విద్యార్థుల భవిష్యత్తుకై శిక్షణ నైపుణ్య కార్యక్రమాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శిక్షకుడు సేవక్ కుమార్, నిర్వాహకులు పెంటన్న, కె కె కృష్ణ, దర్శన్ ని అభినందించారు. పెద విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్టుగా సామెత ఏదైతే ఉన్నదో బాల్య దశ బంగారు దశ ఈ దశలో మంచి అలవాట్లు నేర్చుకుంటే వారు చైతన్య వంతులుగా తీర్చిదిద్దితే సమాజంలో ఒక మంచి యువతగా తయారవుతారు. ఇలాంటి నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేయడం వలన వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అక్రమ్, అందెమోహన్, యువకులు శ్రీను, రాజు, అశోక్, ఆకాష్, బుగ్గారెడ్డి హాస్పిటల్ ఉద్యోగస్తులు, అని పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**నారాయణపేట, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనుకోని అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని జిల్లా కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాన్ని మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీకి వెళ్లిన సమయంలో అక్కడ విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి సిద్ధం కావడంతో మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించెందుకు ఆ విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో భోజనం చేశారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

### డ్రైనేజీ నిర్మాణపనుల ప్రారంభం





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆది నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు మొదటి గా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం నూతన డ్రైనేజీ నిర్మాణానికి 18 లక్షలు మంజూరు చేసి ఆ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి పాఠశాలను పరిశీలించి విద్యార్థులను వసతులపై ఆరా తీసి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా బిజెపి సభ్యత్వ నమోదు

### బిజెపి సభ్యత్వ తెలంగాణ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు



**మధిర, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రాథమిక సభ్యత్వం రికార్డ్ స్థాయిలో నమోదవుతున్నదని అన్ని జిల్లాలలో మునిపెన్నడూ లేనివిధంగా సభ్యత్వం స్వచ్ఛందంగా తీసుకుంటున్నారని బిజెపి తెలంగాణ సభ్యత్వ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు.మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలో పర్యటించిన ఆయన మధిర మెయిన్ రోడ్డులోని పలు వర్తక సముదాయ షాపుల నుండి సభ్యత్వాలను సేకరించిన అనంతరం మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సభ్యత్వం రికార్డు నెలకొల్పనున్నదని ప్రపంచంలోనే గతంలో అతి ఎక్కువ సభ్యులు ఉన్న చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని అధిగమించి 10 కోట్లకు పైగా సభ్యత్వం కలిగి ఉన్న బిజెపి ప్రస్తుతం ప్రపంచంలోనే అతి ఎక్కువ సభ్యులు ఉన్న రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని దీనికి కారణం నరేంద్ర మోడీ సుపరిపాలనని తెలంగాణలో కూడా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతున్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలో ఖమ్మం జిల్లాలో సైతం గతంలో లేని విధంగా రికార్డ్ స్థాయిలో సభ్యత్వం నమోదు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా నాయకులు మధిర పట్టణంలో వారి పర్యటనలో వారిని కలిసి శాలువాతో సత్కరించారు.ఈ పర్యటనలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, బిజెపి ఖమ్మం జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ ఎడ్ల అశోక్ రెడ్డి బిజెపి, మధిర బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు,మధిర అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి విజయరాజు,బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, బిజెపి మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్,శ్రీహరి,మినుగు శంకర్,మోహన్ రావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేసిన కోలన్ శంకర్ రెడ్డి



**బాలాపూర్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ వినాయకుని లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న కోలన్ శంకర్ రెడ్డి మున్సిపల్, పోలీస్, మీడియా, ఎమ్మార్వో లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు వినాయకుని దగ్గర విశిష్ట పూజలు అందుకున్న ప్రసాదానికి భక్తులలో చాలా క్రేజ్ ఉందని, ప్రతిఒక్కరూ ప్రసాదాన్ని స్వీకరించాలని, స్వామివారి ఆశీర్వాదం పొందాలని ఉంటుందని అన్నారు. బాలాపూర్ గ్రామంలో ప్రతి ఇంటికి ప్రసాదం పంపిణీ చేస్తానని తెలిపారు. హైదారాబాద్ నుండే కాకుండా రాష్ట్రం నలు మూలల నుండి ప్రసాదం కావాలని భక్తులు కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలన్, సంరెడ్డీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో అంటు వ్యాధులు దూరం




**బాలాపూర్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం భాగంగా 1వ డివిజన్లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా ప్రజలకు చెత్తపై అవగాహన కల్పించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన డెంగ్యూ మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ సిబ్బంది డా.శ్రీనాథ్, డా గాయత్రి, సూపర్వైజర్లు కమల, రాజేందర్, ఎంపీహెచ్ఏ ప్రవీణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి యాదగిరి, జవాన్లు జగదీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడలలో.. టేకులసోమారం విద్యార్థుల ప్రతిభ



**వలిగొండ, సెప్టెంబరు 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పాఠశాల క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకులసోమారం కు చెందిన విద్యార్థులు యు/17 కబడ్డీ బాలికల విభాగంలో, మరియు యు/14 వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి గెలుపొంది అక్టోబర్ నెలలో జరగబోయే జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయులు ఎక్కలదేవి మల్లేశం తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ ,గ్రామ పెద్దలు,యువకులు,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.

## టూ వీలర్ మెకానిక్ సర్వసభ్య సమావేశం



**అంబర్ పేట, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు గౌతమ్ ముదిరాజ్ అధ్యక్షతన గోల్నాక గోవింద్ నగర్ ఎస్.కె ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో అంబర్ పేట పరిసరాల్లోని టూ వీలర్ మెకానిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యల పరిష్కారం, డిమాండ్లపై, అసోసియేషన్ అభివృద్ధి పై సమావేశంలో మెకానిక్ లు చర్చించారు.ట్రాఫిక్ పోలీసులతో ఇబ్బందులు,తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఈ సమావేశంలో అసోసియేషన్ సలహాదారులు పి వి ఎస్ కే నాయుడు , సి ఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్కే అక్బర్(ఫరోజ్ ) ఎం. సాగర్ రెడ్డి,ఎండి జాకీర్, ఎండి అక్బర్ (బాబా), ప్రధాన కార్యదర్శి ఎం డి ఖాజా, సంయుక్త కార్యదర్శి డి.రాజు, కార్యనిర్వాక కార్యదర్శులు సిహెచ్ ఆంజనేయులు, ఎం.నరేష్, కోశాధికారి పి. నవీన్, ఉప కోశాధికారి వెంకట్ నాయుడు, సభ్యులు పి. శ్రీను, సి. రవి కాంత్, ఏ. కృష్ణ,ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో బొడ్డెమ్మ పండుగ



**వరంగల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ లో గల రంగసాయిపేటలో మంగళవారం బొడ్డెమ్మ పండుగ రంగసాయిపేట 42వ డివిజన్ ఆదర్శనగర్, కాపు వాడలో సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘంలో ఏర్పాటుచేసిన బొడ్డెమ్మ ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగినది. ప్రతిరోజు బొడ్డెమ్మను అలంకరించిన తర్వాత బొడ్డెమ్మ కోలాటం పాటలు పాడుతూ బొడ్డెమ్మ పాటలు మహిళా యువతులు పాడుతారు. ఈ బొడ్డెమ్మ తొమ్మిది రోజులపాటు జరుగుతుంది. ప్రతిదినం సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు బొడ్డెమ్మ ఆటపాటలతో ఆడపడుచులు ఆడుతారు. అనంతరం బొడ్డెమ్మను నిద్రపుచ్చుట నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మ, నిద్రకు నూరేళ్లు నీకు వేయి ఏండ్లు, పాలిచ్చే తల్లికి బ్రహ్మ వేయి ఏండ్లు, నిన్ను కన్న తల్లికి నిండు నూరేళ్లు, నిద్రపో బడ్డెమ్మ నిద్రపోవమ్మా అంటూ పాట పాడుతూ నిద్రపుచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా పశువైద్య శిబిరం



**శ్రీకాకుళం, సెప్టెంబరు 24 (నిఘా న్యూస్):** కోటబొమ్మాళి మండలం చిట్టివలస గ్రామంలో శ్రీకాకుళం జిల్లా పశుగణాభివృద్ధి సౌజన్యంతో సంపతిరావు భారతమ్మ అధ్యక్షతన ఉచిత మెగా పశువైద్యశిబిరం, గర్భకోశ చికిత్స శిబిరం మరియు దూడల ప్రదర్శన కార్యక్రమములు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను కింజరాపు హరివరప్రసాద్ మాజీ పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ప్రారంభించారు. జిల్లా సంయుక్త సంచాలకులు డా.ఆర్.మురళీధర్, జిల్లాపశుగణాభివృద్ధి ఉపసంచాలకులు డా.సి.హెచ్. సత్యప్రకాష్, టెక్కలి డివిజన్ ఉప సంచాలకులు డా.వై.జయరాజు, కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డా.ఎం.లోకనాథము, పశువైద్యాధికారులు డా.ఎల్.కిరణ్ కుమార్, డా.ఎం.ప్రజ్ఞచైతన్య, డా.కె.రాధా కుమారి, పశువైద్య సిబ్బంది అనంతరావు, వెంకటేష్ తో పాటు మండలంలోని ఇతర పశుసంవర్ధక సహాయకులు, టిడిపి నాయకులు వెలమల కామేశ్వరరావు,విజయలక్ష్మి, మాజీ ఎంపిపి.తర్ర రామకృష్ణ,గొండు లక్ష్మణరావు,శిమ్మ నారాయణరావు మొదలగు ప్రజాప్రతినిధులు పాల్గున్నారు.గ్రామ ప్రజలు, పాడి రైతులు పాల్గొని పశు వైద్యశిబిరాన్ని విజయవంతం చేశారు. డా.ఎల్.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ చికిత్స (గొడ్డుమోతు పశువులు), చూడి పరీక్షలు, పశువులకు నట్టల మందులు ఇవ్వడం అయినది. దూడలను ప్రదర్శనకు తీసుకురావటం జరిగింది. వీటిలో బాగా ఏపుగా పెరిగిన, పెంచుతున్న మొదట మూడు దూడలు గల పాడి రైతులకు బహుమతులను ఇవ్వటంతో పాటు, ఇక్కడకు దూడలు తీసుకొచ్చిన పాల్గున్న ప్రతీ రైతుకు బహుమతులు ఇవ్వటమైనది. 50 కిలోల మినరల్ మిక్చుర్స్ ,50 లీటర్ల లివర్ టానిక్స్ పంపిణీ చేయటం జరిగింది.మేలు పాడి రైతులకు ప్రజాప్రతినిధుల మీదుగా బహుమతులను ఇవ్వటమైనది.ఈ వర్షాకాలంలో వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలను వివరించారు.జిల్లా అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా వేయిస్తున్న గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలు, పిల్లిముసర వ్యాధి నివారణా టీకాలు,గొంతు వాపు వ్యాధి నివారణా టీకాలు, జబ్బ వాపు వ్యాధి నివారణా టీకాలు, ముద్దచర్మ వ్యాధి నివారణా టీకాలు, బ్రుసెల్లా వ్యాధి నివారణా టీకాలు, రాబిస్ వ్యాధి నివారణా టీకాలు, నీలి నాలుక వ్యాధి నివారణా టీకాలు,గత 4 నెలలు నుండి సిబ్బంది నిర్విరామంగా వేస్తున్నారని తెలిపారు. చికిత్స కంటే నివారణ మేలని,అడపా దడపా వర్షాలు కురుస్తుండడంతో పశువైద్య సిబ్బంది అప్రమత్తమై టీకాలు వేస్తున్నారు. కావున పాడి రైతులు వినియోగించకోగలరని తెలిపారు.మేలు జాతి ఆడ దూడలు మాత్రమే పుట్టె వీర్యనాళికలు అందుబాటులో



ఉన్నాయని, ఒక్కో వీర్యనాళిక ధర 1850 రూపాయలని, ప్రభుత్వం 1350 రూపాయల సబ్సిడీని భరిస్తూ, రైతుకి కేవలం 500 రూపాయల ధరకు మాత్రమే అందుబాటులో ఉండేలా చేసిందన్నారు. 1962 కి కాల్ చేయగానే మొబైల్ వెటర్నరీ వెహికల్ అందుబాటులో ఉంచి రైతు ముంగిట సేవలకు ప్రభుత్వం పూనుకుంది అన్నారు. 20 లక్షల బడ్జెట్ ఇచ్చి పశుభీమా పథకం కూడా అమలు చేయటమైనది అని తెలిపారు. సబ్సిడీ పైన పశుగ్రాస విత్తనాలను, సమీకృత దాణాని అందిస్తున్నామన్నారు. సిబ్బందిని ఉద్దేశిస్తూ ఒక్కో ఆవుకు ఒక సంవత్సరమునకు ఒక దూడ పుట్టించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమములను పెట్టటం వలన గొడ్డుమోతు పశువుల తగ్గి చూడి కడతాయిని, పాలు గణనీయంగా పెరుగుతాయని, పశువులు ఆరోగ్యకరంగా ఉంటాయని, రైతుకి అదనపు దాణా ఖర్చు తగ్గు తుందని పైగా మేపు భారంతగ్గటమే కాకుండా అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు.


# వైభవంగా స్వర్ణ కిరీట గ్రామోత్సవం

### స్వర్ణ కిరీటాన్ని శిరస్సుపై పెట్టుకుని గ్రామోత్సవం ప్రారంభించిన రామసేన



**గోకవరం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** దేవిచౌక్ కనక దుర్గమ్మ అమ్మవారికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించి, రూపొందించిన నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవం మంగళవారం దేవిచౌక్ కనక దుర్గమ్మ అమ్మవారి సన్నిధి నుంచి వేలాది మంది గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలుత రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దేవి గంగారత్నం దంపతులు కనకదుర్గమ్మ అమ్మవారిని, స్వర్ణ కిరీటాన్ని శిరస్సుపై పెట్టుకొని గ్రామోత్సవం ప్రారంభించారు. అమ్మవారి సన్నిధి నుంచి అశేషమైన భక్తులు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభమైన గ్రామోత్సవం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సూర్య కల్యాణ మండపం రోడ్డులోకి చేరుకుంది. అక్కడ నుంచి ప్రధాన రహదారిలోని ఆంజనేయస్వామి ఆలయ వద్ద చేరుకోని, అక్కడ నుంచి గ్రామంలోని పలు వీధుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊరేగింపుగా ఎంతో వైభవంగా గ్రామోత్సవం జరిగింది. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుతో పాటు అయన బంధువులు, రామసేన సభ్యులు, దేవిచౌక్ సేవకులు, మహిళా భక్తులు అమ్మ వారిని, స్వర్ణ కిరీటాన్ని శిరస్సు పై పెట్టుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారి నామాలు చెబుతూ ఊరేగించారు. ప్రతి వీధిలోను ప్రతి ఇంటి దగ్గర, అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, కనులారా అమ్మవారిని, స్వర్ణ కిరీటాన్ని దర్శించుకుని, ఆనందం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు అమ్మవారి స్వర్ణ కిరిటాన్ని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ,మామిడి సత్యనారాయణ,కట్టా సూర్య ప్రకాష్,మామిడి చిన్న,ఉంగరాల ఆది విష్ణు, దాసరి ధర్మ రాజు,కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్,సేరు మణికంఠ స్వామి,దేవి చౌక్ సేవకులు ఇనకోటి పెద్దులు, ఆచంట రాజు, మంగరౌతు శ్రీనివాసరావు,రంధి రామకృష్ణ, గంగ్రెడ్డి నాని, గంగ్రెడ్డి సన్యాసిరావు, అరిగెలా సాంబశివరావు, కంది సూరిబాబు, బొమ్మిరెడ్డి శ్రీను, కర్రీ సూరారెడ్డి, వర ప్రసాద్, కొండ్రా సాయి రామ్ రెడ్డి, ఎలుగుబంటి వీరబాబు, ఇనకోటి శివ, ఇనకోటి వెంకటేశ్వర రావు, బలిజ బాబు రావు, సిబ్బంది, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా బోధకుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ



**ధర్మపురి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా బోధకుల పోస్టుల భర్తీలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 90 పోస్టులను భర్తీ చేయనున్నట్లు పెద్దపల్లి ఆయుష్ శాఖ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ అరుణ,పెద్దపల్లి డిపిఎం విద్య సాగర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 842 యోగ బోధకుల పోస్టులను భర్తీ చేస్తుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 90 పోస్టులను భర్తీ చేయనున్నట్లు వారు చెప్పారు. కరీంనగర్ లో15 మంది పురుష అభ్యర్థులు15 మంది స్త్రీలు,పెద్దపల్లి జిల్లాలో 10మంది పురుషులు10 మంది స్త్రీలు,రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 మంది పురుషులు 8 మంది స్త్రీలు,జగిత్యాల జిల్లాలో 12 మంది పురుషులు 12 మంది స్త్రీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.పురుష బోధకులు నెలకు కనీసం 32 యోగా తరగతులను,స్త్రీ బోధకులు కనీసం 20 యోగా తరగతులకు హాజరు కావాలన్నారు.పురుష యోగ బోధకులకు ఒక తరగతికి 250 చొప్పున 8 వేల రూపాయలు స్త్రీ యోగా బోధకులకు ఐదు వేలు పారితోషకం ఉంటుందన్నారు.ఈ పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూను కరీంనగర్ రామనగర్ లోని ఆయుష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఈనెల 28 శనివారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోస్టులకు కనీస అర్హత పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ తో పాటు మినిమం ఆరు నెలల యోగా సర్టిఫికెట్ ఉండాలని,అభ్యర్థులు 45 సంవత్సరాల లోపు ఉండి యోగా నైపుణ్యాన్ని కలిగి ఉండాలని తెలిపారు.ఈ యోగా బోధకుల పోస్టులు పార్ట్ టైం విధానంలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు.ఆసక్తి గలవారు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

# పోలీసులు సివిల్ వివాదాల్లో తల దూర్చ వద్దు

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు





**మల్కాజిగిరి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ పోలీసు శాఖలో నూతనంగా ఎంపికై శిక్షణలో ఉన్న 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు దిశానిర్దేశం చేశారు. మంగళ వారం రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ ప్రాధాన్యత, గొప్పదనాన్ని వివరించి, పలు విలువైన సూచనలు ఇచ్చారు. పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం అని, శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణాధికారులు, అధ్యాపకులు నేర్పే అంశాలను శ్రద్ధాసక్తులతో నేర్చుకోవాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల పైన పూర్తి స్థాయి పరిజ్ఞానం, అవగాహన పెంచుకోవాలని, తద్వారా విధి నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని, అది గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని, పౌరసేవలకు అంకితం కావాలని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని, పోలీస్ స్టేషన్కు వస్తే న్యాయం జరుగుతుందనే ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని, కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగాలని, కలసికట్టుగా పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎసిపి నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**నాగారం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో చైర్మన్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధి పొందిన వారు తొందరగా నివాసయోగ్యంగా ఉండాలని, ఎవరైతే నివసిస్తలేరో వారికి డబుల్ బెడ్ రూమ్లలో ఉండేటట్లు ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్ స్లీపింగ్, చెత్త సేకరణ ఎప్పటికప్పుడు చేసేటట్టు చూసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కమిషనర్ జి.రాజేందర్ కుమార్, మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం రఘు, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, జిహెచ్ఎంసి డి ఈ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 1 నుండి.. కొత్తమ్మ తల్లి ఉత్సవ జాతర

- ఉత్సవాల నిర్వాహణలో లోపాలు ఉంటే క్షమించేది లేదు
- సామాన్య భక్తులు సులభతరంగా అమ్మవారి దర్శనానికి పటిష్ట ఏర్పాట్లు
- పారిశుద్యం లోపిస్తే ఈవోపై చర్యలు
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 24 (నిఘా న్యూస్):** అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవ జాతరలో ఎటువంటి లోపాలు కనిపించిన సంబంధిత అధికారులుపై చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ లతో కలిసి కొత్తమ్మతల్లి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా కొత్తమ్మతల్లిని దర్శించుకొని స్థానికులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. గాలిగోపురం మరమ్మత్తులు, ఆలయానికి రంగులు తొలితగతిన పూర్తిచేయాలని, వాహన పార్కింగ్లు, సాంస్కృతిక, సాంఘ్నిక కార్యాక్రమాలు నిర్వహించే స్థలాలను, పోలీస్, రెవెన్యూ సంయుక్తంగా పరిశీలించి ఎవ్వరికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చేడాలని, అన్ని చోట్ల బారీ కేట్లు ఏర్పాటు చేయాలని, అమ్మవారికి రెండుమీటర్లు పొడవునా రేకు షెడ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. కొత్తపేట నుంచి కోటబొమ్మాళి చివరి వరకు విద్యుత్ అలంకరణ, అవసరం ఉన్న చోట సీసీ కెమెరాలు, బయో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అదికారులను సూచించారు. ఏఏ అవసరాలు ఉన్నాయో తమకు తెలియజేస్తే సమకూర్చుతానని, భోజనాలు, ఉచిత ప్రసాదాలు వచ్చిన భక్తులను బట్టి సరిపడా అందజేయాలని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గడ్డెమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్ర కుమార్, తహసీల్దార్ అప్పలరాజు, ఆలయ ఈవో రాధాక్రిష్ణ, టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి సాయం



**డోర్నకల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** డోర్నకల్ మండలానికి చెందిన జర్నలిస్ట్ అజ్మీర సక్రం ఇటీవలే బైక్ ప్రమాదం జరగగా హైదారాబాద్ ప్రవేట్ హాస్పిటల్ కాలుకు సర్జరీ కావడంతో విషయం తెలుసుకున్న చిలుకోడు గ్రామన్నికి చెందినా రామనబోయిన రాజు మంగళవారం సక్రం స్వగ్రామమైన దుబ్బతండ గ్రామన్నికి వెళ్ళి, సక్రంని పరామర్శించి ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకుని తన వంతుగా అర్థిక సహాయం అందచేశారు.ఈ సందర్భంగా రాజు, మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి రీత్యా, న్యూస్ కవర్ చేయడానికి వెళు న్న సందర్భంలో చాప్లతండా గ్రామ శివారులో బైక్ ప్రమాదం జరగడం దురదృష్టం అన్నారు. ఈ ప్రమాదంలో సక్రం కాలుకు బలమైన గాయం కావడం చాలా బాధగా ఉందన్నారు.ఎనిమిది సంవత్సరాల సక్రం జర్నలిజం రంగంలో అనేక సమస్యలపై పెద ప్రజల తరుపున అలుపెరగని పోరాటం చేసిన సంఘటనలు గుర్తు చేశారు. భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సక్రం సేవలు సమాజానికి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ఉపేందర్, బత్తుల రాజు, శ్రీకాంత్,ప్రశాంత్, రాజేష్, విష్ణు, మంద ప్రకాష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ ను.. మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ఖమ్మం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తామని వ్యవసాయ, చేనేత, టెక్స్ టైల్స్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ లో మంత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పెసల కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోళ్లు పరిశీలించారు. రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మార్కెట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఖమ్మం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు గిట్టుబాటుకు అమ్ముకోవడంలో మార్కెట్ లో సౌకర్యాలు ఉండాలన్నారు.రైతులు ప్రయోజనాల విషయంలో రాజీ పడొద్దని సూచించారు.సాగర్ ఎడమ కాల్వ మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.కూసుమంచి మండలం మల్లాయిగూడెం వద్ద చేపడుతున్న సాగర్ కాల్వ మరమ్మతులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలువ మరమ్మతుల్లో జాప్యం, అధికారుల మధ్య సమన్వయ లోపంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరమ్మతుల పురోగతిపై నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి మాట్లాడారు.అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మల్కాజిగిరి సమస్యలను పట్టించుకోండి

### జీహెచ్ఎంసీ కమీషనర్ ను కోరిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం పరిధి అపరిష్కృతంగా పేరుక పోయిన సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ జీహెచ్ఎంసి కమిషనర్ అమ్రాపాలికి వినతి పత్రం ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధి కాలనీలకు డ్రైన్ ఔట్లేట్ లేక ఏడు కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణ సమస్యగా పరిష్కరించాలని కోరారు. సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండానే బహుళ అంతస్తుల బిల్డింగులకు అనుమతులివ్వడం, పాత డ్రైనేజీ వ్యవస్థలోనే కలపడం ద్వారా చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగు నీరు రోడ్ల పైకి ప్రవహిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. తుర్కపల్లి ప్రాంతంలోని మడుకట్ల బస్తీ, శ్రీదామ్ ఎంక్లేవ్ ప్రాంతాలకు హాకీంపేట ఎయిర్ ఫోర్స్ లోపలి నుండి వర్షపు నీటి ప్రవాహం చేరడంతో వర్షాకాలంలో రోడ్లు నదులను తలపిస్తున్నాయని తెలిపారు. ఇటీవలే ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హాకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వర్మతో సమస్యపై కలవడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని పైప్ లైన్ ద్వారా నీటిని బయటకు పంపుతామని తమకు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా చెప్పారు. ఏడు కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు కూడ కమిషనర్ కు స్వయంగా తమ సమస్యలను వివరించారు. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ బల్దియా అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించక పోవడం వంటి అంశాలపై జీహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, కరంచంద్, జీ కే హనుమంత రావు, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, అనిల్ కిషోర్, రాము యాదవ్ వెంకటేశ్ యాదవ్, సందీప్ రెడ్డి, ఏడు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో స్వచ్ఛత హి సేవ




**కీసర, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం 10వ వార్డులో గ్రామ, పట్టణ ప్రాంతాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన సదస్సు నిర్వహించి పార్కు స్థలంలో పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. స్వచ్ఛత హి సేవ- 2024 లో నాసిన్ చెరువులో వినాయకుడి నిమజ్జ నం చేసిన తర్వాత పోగైన వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, స్థానిక కౌన్సిలర్ ముప్పా శ్రీలత, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు,స్థానిక కాలని వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు సేవా దృక్పథం ఉండాలి

### పటాన్ చెరు సీఐ.ప్రవీణ్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవతా విలువలను పెంచి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్ఎస్ఎస్ చురుకైనపాత్రపోషిస్తుందనిచెప్పారు. విద్యానుభ్యసిస్తున్న యువత సమాజ సేవ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఇతరుల పట్ల ప్రేమ, సేవా భావంతో మెలగాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల పట్ల, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి విషయాలలో యువత ముందుండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతలో సేవా తత్పరతను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని చెప్పారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు, విజన్, మిషన్లను ఆయన విద్యార్థులకు అవగతం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఆకుల వెంకటేశం మాట్లాడుతూ వాలంటీరిజం అంటే నిష్పక్షపాతంగా సేవ చేయగల తత్వమని, అందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక గ్రంథాలయం వద్ద స్వచ్ఛతా హి సేవ ర్యాలీ నిర్వహించి, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లతో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కరుణ కుమారి, డాక్టర్ సుజాత, షరీఫ్ మియా, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ పూనమ్, శివ దీప్తి, వెంకటేశ్వర్లు, ఖాసిం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో... నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీవర్షాల వలన జరిగిన నష్టాలు తీసుకోవాల్సిన చర్యలు పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర,దేవురుప్పల పాలకుర్తి మండలలోని అసంపూర్తిగా ఉన్న డబల్ బెడురూంఇండ్ల పనులు మండలాలలోని ప్రధాన సమస్యలను పరిష్కరించి మండలాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ములుగులో రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీస్: మంత్రి సీతక్క



**ములుగు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ కార్యాలయం ములుగు జిల్లాకు తరలిస్తున్నారని కొందరు రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఆ తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం తెలిపారు.కాగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగులో సబ్ ఆర్ సి ఓ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఏర్పాటుతో భూపాలపల్లి జిల్లాతో పాటు ములుగు ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.కొంత మంది వ్యక్తులు పని కట్టుకొని ఆర్ సిఓ కార్యాలయంనుములుగుతీసుకుపోతున్నారనిఅనడం సరికాదన్నారు. జిల్లాల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులను అందుబాటులోకి తీసుకురావడం కోసం నా ప్రయత్నం ఉంటుందే తప్ప వేరే కాదని ఆమె తెలిపారు. అభివృద్ధి విషయంలో ములుగు జిల్లానే కాకుండా మహబూబాబాద్ జిల్లాతోపాటురాష్ట్రఅభివృద్ధిలో పాలుపంచుకుం టానని మంత్రి సీతక్క అన్నారు.

## సిపిఐ నేతను పరామర్శించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మంగళవారం పరామర్శించారు. సలాం కొద్దిగా రోజులక్రితం గుండె సంబంధిత చికిత్స చేయించుకున్నారు. తుమ్మల సలాం ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నల్లమల వెంకటేశ్వరావు సాధు రమేశరెడ్డి ఎల్లగొండస్వామి సిపిఐ నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి కర్ణ కుమార్ సాంబశివారెడ్డి శశిధర్ తదితరులు వున్నారు.

## చే నెంబర్ చౌరస్తాలో.. భారీగా నిలిచిన వరదనీరు

- పగిలిన పైపు లైన్ కు మరమ్మతులు చేయించడంలో జిహెచ్ఎంసి నిర్లక్ష్యం
- వర్షం పడినప్పుడు గంటలసేపు టాఫిక్ జామ్



**అంబర్ పేట, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి సర్కిల్ -16అధికారులు,అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వర్షాకాలం వాహనదారులు, పాదచారులు నరకాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా అంబర్ పేట చే నంబర్ చౌరస్తాల్లోని భారీ వరద నీటి కాల్వకు సంబంధించిన పైప్ లైన్లను కాంట్రాక్టర్ తాలూకు మనుషులు ధ్వంసం చేశారు. దీంతో భారీ వర్షం పడినప్పుడు ఇక్కడ వరద నీరు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో నీరంతా చేనంబర్ చౌరస్తాలో భారీగా నిలిచిపోతుంది. దీంతో ఈ ప్రాంతం గుండా వాహనాలు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. ఈ పరిస్థితుల్లో వర్షం పడినప్పుడు గంటలసేపు ఇక్కడ ట్రాఫిక్ నిలిచిపోతూ వాహనాలు బారులు తీరుతున్నాయి. చౌరస్తాలో మోకాలి పైకి నీరు నిలుస్తుండడంతో పాదచారులు సైతం ప్రమాద భూరితంగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరు నెలల క్రితం ఈ పైపులైన్ పగిలిన జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు గానీ,ఫ్లైఓవర్ తాలూకు కాంట్రాక్టర్ గాని ఇక్కడ కొత్త పైప్ లైన్ ను ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. భారీ వర్షం పడి రోడ్డుపై నీరు నిలిచినప్పుడు ఇక్కడికి వస్తున్న జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని వారు అంటున్నారు. అదేవిధంగా వరద నీటి పైప్ లైన్ పగిలి చుట్టుపక్కల బస్తీలలోని నల్లాలలో కలుషితమైన నీరు సరఫరా అవుతుందని వారు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం పడినప్పుడు చే నంబర్ చౌరస్తాలో మోకాలి లోతు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడిందని స్థానికులు గుర్తు చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి సమస్యను సత్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## ఎంపీడీవో కు ఉద్యమకారుల వినతి పత్రం



**వలిగొండ, సెప్టెంబరు 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాఫర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. జార?ండ్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, సీనియర్ నాయకులు శీలం స్వామి, గంధమల్ల బాలయ్య, కదిరేనీ స్వామి, పబ్బు లక్ష్మయ్య, కీర్తి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**తాండూరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆటల పోటీలు జరుగుతుండడంతో క్రీడాకారులతో గత నాలుగు రోజుల నుండి కళకళలాడుతుంది. ఎస్.జి.ఎఫ్. ఐ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ పర్యవేక్షణలో జోనల్ సెక్రెటరీ జే. అంబాదాస్ నిర్వహణలో, వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో జోనల్ స్థాయి ఎంపికకు, నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. క్రీడల నిర్వహణకు సహకరిస్తున్న స్థానిక పాఠశాల పాధ్యాయులు బి. నాగరాజ్, రవికుమార్ సుగంధి, కఖుద్బోద్దిన్, శివ ప్రసాద్, సతీష్, తదితర ఉపాధ్యాయులు. పాఠశాల క్రీడా ప్రాంగణం అంతయు క్రీడాకారుల సందడితో కళకళలాడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. క్రీడాకారులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అదేవిధంగా ఆటల పోటీలలో పాల్గొనందున సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆటల పోటీలలో 36 జట్లు (బాల, బాలికలు) పాల్గొంటున్నారని వివరించారు. రోజుకు సుమారు 400 క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ జట్టు విజయమే లక్ష్యంగా క్రమశిక్షణతో ఉంటూ, ఏకాగ్రతతో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ చిన్న అవకాశం కనిపించిన, తమ జట్టు గెలుపుకు అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని వెల్లడించారు. ఆటల పోటీలు తిలకించినవారు మాట్లాడుతూ 14 సంవత్సరాల, 17 సంవత్సరాల బాల బాలికలలో ఆటల పోటీలు ఆడడంలో ఇంత చాతుర్యత దాగి ఉంటుందా అని ఆశ్చర్యపడవలసి వస్తుందని ఆటను తిలకించినవారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం చదువుతోపాటు ఇదేవిధంగా విద్యాశాఖ అధికారులు ఆటలు పోటీలు కొనసాగించాలని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## డా.గోగినేని మృతి పేదలకు తీరని లోటు: ఆళ్ళ



**గన్నవరం, సెప్టెంబరు 24 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో తొలితరం డాక్టర్లలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గోగినేని భాస్కరరావు 88సంవత్సరాల వయసులో వృద్ధాప్యంతో గత రాత్రి మృతి చెందారు. హనుమాన్ జంక్షన్ లోని ఆయన స్వగృహంలో మంగళవారం గన్నవరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన రావు, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి తదితరులు డాక్టర్ భాస్కరరావు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి ఆయన కుమారులు అడ్వకేట్ గోగినేని విజయబాబు, డాక్టర్ గోగినేని బాలాజీబాబు, కుమార్తె డాక్టర్ గుండపనేని విష్ణుప్రియలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు హనుమాన్ జంక్షన్ నుండి మాట్లాడుతూ నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ భాస్కరరావు, 1960దశకంలోనే ఏలూరు సి.ఆర్.రెడ్డి కళాశాలలో బి.ఎస్సీ, కలకత్తాలోని విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసి 1967లో హనుమాన్ జంక్షన్ లో డాక్టర్ గా వృత్తిని ప్రారంభించి అప్పటి నూజివీడు, గన్నవరం, పెదపాడు సమితిలోని అనేక గ్రామాల నుంచి వచ్చిన నిరుపేదలకు ఫీజుతో సంబంధం లేకుండా వైద్యం అందించి నిరుపేదల గుండెల్లో నిలిచారని, కొంతకాలం సి.ఆర్.రెడ్డి కళాశాల యాజమాన్య కమిటీ సభ్యునిగా కూడా పనిచేసి ఎంతో సమర్థవంతంగా సేవలందించారని తెలిపారు. డాక్టర్ గోగినేని భాస్కరరావు మృతి ఈ ప్రాంతంలో నిరుపేదలకు తీరని లోటని రాష్ట్ర టిడిపి నాయకులు, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు నాయకులు పాతూరి రాంబాబు, గుర్రం కుటుంబరావు, హనుమాన్ జంక్షన్ ప్రముఖులు మిక్కిలినేని ఈశ్వరరావు, వీరమాచనేని సత్యప్రసాద్, తుమ్మల సుబ్బయ్య, వేగుంట వెంకట రామారావు, గోగినేని శివరామకృష్ణ, వీరమాచనేని నాగయ్య, బాపులపాడు మండల ప్రముఖులు లింగంనేని శ్రీధర్, మొవ్వ వేణుగోపాల్, వెలగపూడి సీతారామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో పర్యటించిన రాచకొండ సీపీ

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవిని అభినందించిన కమిషనర్



**ఉప్పల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మంగళవారం రాత్రి ఉప్పల్ పరిధిలోని రోడ్లను స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులతో కలిసి ట్రాఫిక్ తీరును పర్యవేక్షించారు. రోడ్లమీద నీరు అధికంగా చేరిన చోట వాహనదారులు ఇబ్బందులు పడకుండా మరియు ట్రాఫిక్ జాములు వంటి వాటిని మెరుగుపరచడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉప్పల్ నుంచి బోడుప్పల్ వరకు గల రోడ్లను కమిషనర్ స్వయంగా పరిశీలించి రోడ్ల పరిస్థితిని సమీక్షించారు. నిండు వర్షంలో కూడా రోడ్ల మీద ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని, ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి, సిబ్బందిని కమిషనర్ అభినందించారు. ఈ పర్యవేక్షణలో మల్కాజ్గిరి ఏసీబీ చక్రపాణి ఉప్పల్ సిఐ ఎన్ ఎలక్షన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేసినా, అమ్మినా నేరం

### అబ్కారి శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** నాటు సారా తయారుచేసిన వారికి, నాటు సారా విక్రయించిన వారికి చట్ట రీత్యాచర్యలు తప్పవని అబ్కారీ శాఖ జిల్లా అధికారి (ఏ.ఈ.ఎస్) శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. పెద్దేముల్ మండల పరిధిలోని నెల్లిగడ్డ తండాలో నాటు సారా నివారణను అనుసరించి అబ్కారి శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అబ్కారీ శాఖ అధికారి (ఏ.ఈ.ఏస్) శ్రీనివాసరెడ్డి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నాటు సారా త్రాగడం వలన ప్రజల ఆరోగ్యం క్షీణించిపోతుందని, తద్వారా ఆసుపత్రుల పాలయ్యే పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. తహసీల్దార్ ముందు బైండవరైన వ్యక్తులు బైండవర్ను ఉల్లంఘిస్తే 2 లక్షల జరిమానా లేదా, ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష విధించబడుతుందని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేయడం జరుగుతుందని, పిడి చట్టాన్ని ప్రయోగించడం జరుగుతుందని వెల్లడించారు. కావున నాటు సారా తయారీకి, విక్రయించడానికి ప్రజలు ఎవరు ముందుకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ కిషన్ నాయక్, జడ్పిటిసి సభ్యులు ధారాసింగ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసులో ఆధార్ సేవలు పున: ప్రారంభం

- జిల్లా ప్రజలు సేవలు వినియోగించు కోవాలి
- హనుమకొండ పోస్టల్ సూపరిండెంట్ హనుమంత్



**ములుగు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పునప్రారంభించినట్లు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ తెలియచేసారు. ఈ కార్యక్రమంను హన్మకొండ పోస్టల్ సూపరిండెంట్ హనుమంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాప్రజలు కొత్త ఆధార్ కార్డు, ఆధార్ కార్డులో అడ్రెస్స్ తప్పులు సరిచేయుట, బయోమెట్రిక్ సరిచేయుట, మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయని,ఈ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ప్రశాంత్, సారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ సర్వ సభ్య సమావేశం





**మేడ్చల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వాటర్ సప్లై, ఎలెక్ట్రిసిటీ, రోడ్డు మరమత్తులు, డ్రైనేజ్ మరమత్తులు, సిబ్బందికి జీవిత బీమా కల్పించడం వంటి అంశాలతో పాటు, ప్రతి వార్డులో రాబోయే బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేయుటకు గాను కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది. ఈ సమావేశంలో మల్కాజ్గిరి పార్లిమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, మున్సిపాలిటీ ఆదాయ వ్యయాలను అడిగి తెలుసుకుని ఆదాయం పెంపు, ఖర్చులకు సంభంధించి మున్సిపల్ పాలక వర్గం, అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు వాక్సినేషన్




**మేడ్చల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బ్లూ క్రాస్ వారిచే పెంపుడు కుక్కలకు ప్రత్యేక వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని కమిషనర్ నాగి రెడ్డి తో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక వాక్సినేషన్ లో భాగంగా మొత్తం 367 పెంపుకు కుక్కలకు వాక్సినేషన్ వేయడం జరిగిందని అన్నారు. పెంపుడు కుక్కల యజమానులు అందరూ తప్పకుండా కుక్కలకు వాక్సినేషన్ వేయించాలని కోరారు. వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించిన బ్లూ క్రాస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొ ఆప్షన్ మెంబర్ ఆరే గీత,నాయకులు మర్రి నరసింహ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిగ్లీపూర్ గ్రామంలో రైతులపై దాడి





**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పిగ్లిపూర్ గ్రామంలో రైతులపై వెంచర్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. పిగ్లిపూర్ గ్రామ రెవెన్యూ సర్వే నం.17 సీలింగ్ భీమిలో వెంచర్ చేస్తుండగా స్థానిక రైతులు వారిని అడ్డుకున్నారు. దీంతో వెంచర్ నిర్వాహకులు రైతులపై కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రైతులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన రైతులను ఆసుపత్రికి తరలించారు. భాదితులు అబ్దుల్లాపూర్ మెట్ పోపిస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

## జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

### మండల అధ్యక్షుడు అంజాగౌడ్



**ముస్తాబాద్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** సభ్యత్వ అభియాన్ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో నామపూర్ 245,246,247 బూత్ లలో సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వనమోదులో మహిళలు ఎక్కువగా చేరడం సంతోషంగా ఉందని దేశానికి ప్రధానమంత్రిగా మోడీ ఉండడం వల్లనే మనమంతా సుభిక్షంగా ఉన్నామని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని అంజాగౌడ్ పేర్కొన్నారు.పల్లె ప్రజలు కూడా బిజెపి పార్టీలోకి రావడం వెనుక మోడీ దేశభక్తి,నిబద్ధత పేద ప్రజల సంక్షేమం కోసం దేశ అభివృద్ధి కోసం ప్రధాని చేస్తున్న తీరు అర్థం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండవేని తిరుపతి, గూడెపు మధు,గుగ్గిళ్ల శివ, గ్రామ ప్రజలు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అలాగే భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో కూడా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రపంచ దేశాలు సైతం భారతదేశ వైపు చూస్తూన్నాయని ఈ గొప్పతనం నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందని నరేష్ పేర్కొన్నారు.ప్రజలు స్వతహాగా సభ్యత్వం తీసుకోవడానికి ఉత్సాహం చూపుతున్నారని మోడీ పాలలోనే మాత్రమే ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పిట్ల ఎల్లం,సత్తయ్య ప్రభాకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు డబుల్ ఇండ్లు వద్దు... మా ఇండ్లు మాకు కావాలి

- మా ఇండ్లను కూల్చితే సామూహిక ఆత్మహత్యలే శరణ్యం
- గోల్నాక కార్పొరేటర్ తో కలిసి ధర్నాకు దిగిన లంక బస్తీ మహిళలు



**గోల్నాక, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని న్యూ తులసి రామ్ నగర్ (లంక) మూసీ పరివాహక ప్రాంత బాధితులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మూసీ బాధితులతో కలిసి కార్పొరేటర్ ధర్నాకు దిగారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కార్పొరేటర్, బాధితులు దాదాపు మూడు గంటల పాటు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాధితులు నినాదాలు చేశారు. తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్దని, మా ఇండ్లు మాకు కావాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ డివిజన్ లోని ఒక ఇంటికి కూడా హైడ్రా అధికారులు నష్టం కలిగించవద్దని అన్నారు. గత 30 ఏళ్లుగా పేదలు ఇక్కడ కష్టపడి చెమటోర్చిన డబ్బుతో జాగలు కొనుక్కొని చిన్న చిన్న ఇండ్లు నిర్మించుకున్నారని తెలిపారు. ఇప్పుడు హైడ్రా పేరుతో పేదల ఇళ్ళను కూల్చడం ఎంత వరకు సమంజసం అని కార్పొరేటర్ ప్రశ్నించారు. ఇక్కడి ఇళ్లను కూల్చడానికి బుల్డోజర్లొస్తే తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అడ్డుకుంటామన్నారు. పేదల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి కడుపులను కొట్టడం ఎంతవరకు న్యాయమన్నారు. మూసీ బాధితులు మాట్లాడుతూ తమ ఇండ్లను ముట్టుకుంటే తాము సామూహిక ఆత్మహత్యలకు పాల్పడతామని హెచ్చరించారు. రెక్క ఆడితే డొక్కాడని తమ జీవితాలతో ప్రభుత్వ ఆడుకోవడం సరికాదన్నారు. ఇండ్లను కూల్చితే ప్రభుత్వం తమ శవాలను చూడాల్సి వస్తుందని బాధితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ బస్తి మహిళలు సుమతి గౌడ్, పద్మ, లక్ష్మమ్మ, పున్నమ్మ, సుశీలమ్మ, శైలజ, మేరీ హుస్సేన్ బీ, కలమ్మ, చెన్నమ్మ, రేఖ రూప, రేణుక, మంజుల, అపర్ణ, చంద్రమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే లే ఔట్లకు అనుమతులు

### తుడా ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య



**తిరుపతి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో ఏర్పాటు చేస్తున్న లేఔట్లకు నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తుడా అధికారులను ఆదేశించారు. మంగళవారం తుడా పరిధిలోని రేణిగుంట,వడమాలపేట, చంద్రగిరి వద్ద ఏర్పాటు చేసిన లేఔట్లలో కల్పించిన వసతులను తుడా అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తుడా పరిధిలో ఏర్పాటు చేస్తున్న లే ఔట్లకు అధికారులు స్వయంగా వెళ్లాలని అన్నారు. అక్కడ మన నిబంధనల మేరకు వారు సమర్పించిన ప్లాన్ ప్రకారం అన్ని ఉన్నాయా, లేదా అని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ముఖ్యంగా లేఔట్ లో ప్లాట్ల మధ్య రోడ్లు,డ్రైన్లు, ఓపెన్ స్పేస్, ఎలక్ట్రికల్ లైన్స్,నీటి సౌకర్యం ఉందా అని పరిశీలించాలని అన్నారు.ఆలా నిబంధనలకు అనుగుణంగా అన్ని ఉన్న లేఔట్లకు మాత్రమే అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. అలా కాకుండా అనుమతులు మంజూరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ పరిశీలనలో సిపిఓ దేవి కుమారి,ఏపిఓ సూర్యనారాయణమ్మ, జె పి ఓ లు, ఇతర ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషనలైజేషన్.. జీవో 25 నిబంధనలను మార్చాలి



**పాలకుర్తి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా, అశాస్త్రీయమైన జీవో 25 అమలు చేయాలని పాఠశాల విద్యాసంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని జనగామ జిల్లా టిపిటిఎఫ్ ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ తీవ్రంగా ఖండించారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదేవిధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన నిర్ణయం అన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యాశాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాము. ప్రతి పాదమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా40 మంది వరకు ఇద్దరూ 60 మంది వరకు ముగ్గురు ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ ప్రధానోపాధ్యాయుల పోస్ట్ మంజూరు చేసి ప్రమోషన్ ద్వారా నియమించాలి. ఉపాధ్యాయులను బోధనేత ర పనుల నుండి మినహాయించాలని కోరారు. జీవో నెంబర్ 25 వల్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అత్యధిక విద్యార్థులు బడుగు బలహీన వర్గాల వారు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో 25 నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లే చేసే ఉద్దేశం లేదా అనే అనుమానం కలుగుతుంది ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ ద్వారానైనా బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని కోరారు.

# ప్రాదాన్యతా రంగాలకు రుణాలు మంజూరు చేయాలి

### తిరుపతి ఎంపీ గురుమూర్తి




**తిరుపతి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** బ్యాంకర్లు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ వంటి ప్రాదాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాల మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడాలని తిరుపతి పార్లమెంటు సభ్యుడు గురుమూర్తి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి,జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి,ఆర్బిఐ ఎల్ డి ఓ పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ రాంప్రసాద్ వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి జిల్లాస్థాయి రివ్యూ కమిటీ (డి.ఎల్.ఆర్.సి) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన తిరుపతి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ తో పాటు విద్యా రంగానికి కూడా అధిక ప్రాదాన్యతనిస్తూ బ్యాంకర్లందరూ రుణాలను మంజూరు చేయాలని, ఎలాంటి అలసత్యం వహించరాదని కోరారు. బ్యాంకర్లు విద్యారంగాన్ని ప్రాధాన్యతగా తీసుకొని రుణాలు మంజూరు చేయడం వలన విద్యార్థులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున బ్యాంకర్లు నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే తగు స్థాయిలో విద్యార్థులకు రుణాలు ఇస్తున్నారని ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా లక్ష్యం మేరకు రుణాలు అందించాలని పిలుపునిచ్చారు. సత్యవేడు నియోజకవర్గం బిన్ కండ్రిగ మండలం కోవనూరులో బ్యాంకు ఏర్పాటు చేయాలని నేడు జరిగిన డీసీసీ మీటింగులో బ్యాంకర్లకి సూచించారు. శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ ద్వారా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం నిత్యం వేల సంఖ్యలో భక్తులు ప్రయాణిస్తుంటారని వారి సౌలభ్యం కోసం అక్కడ ఏటిఎం ఏర్పాటు చేయవలసినదిగా ఎంపీ గురుమూర్తి కోరారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 195.00 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుందని అన్నారు.అభివృద్ధిలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ లో రెండు కోట్ల నిధులతో 12 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో కోటి 30 లక్షలకు డ్రైయిన్, కొన్ని రోడ్ల పనులు చేపట్టామని, అవి నేడు చివరి దశకు చేరుకున్నాయని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసుకున్నామని,టెండర్ పూర్తి చేశామని, త్వరలో ఆ పనులు పూర్తవుతాయని, వాటితో పాటు కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.శంకుస్థాపన చేసుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో 2 నెలల కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం తీసుకొని అర్హులైన పేదలకు పంచడం జరుగుతుందని అన్నారు. దేవాదాయ, రెవెన్యూ భూములకు సంబంధించి ఎవరు పోజిషన్ లో ఉన్నా యుద్ధప్రాతిపదికన రిటర్న్ తీసుకోవాలని మంత్రి రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, కరుణగిరి ప్రాంతాలలో మంత్రి మోటార్ సైకిల్ పై వీధి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటామని, వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందజేస్తామని, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని అన్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లోనే సహాయక కేంద్రం, మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారికీ అందజేస్తామన్నారు. ముంపు వల్ల అపరిశుభ్రమైన ప్రదేశాలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని,అధికారులు మరోమారు సందర్శించి, నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, మునిసిపల్ డిఇ ధరణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాదాన్యతా రంగాలకు.. లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలి


### తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి



**తిరుపతి, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** బ్యాంకర్లు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ వంటి ప్రాదాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాల మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడాలని తిరుపతి పార్లమెంటు సభ్యుడు గురుమూర్తి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి,జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి,ఆర్బిఐ ఎల్ డి ఓ పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ రాంప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి జిల్లాస్థాయి రివ్యూ కమిటీ (డి.ఎల్.ఆర్.సి) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన తిరుపతి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ తో పాటు విద్యా రంగానికి కూడా అధిక ప్రాదాన్యతనిస్తూ బ్యాంకర్లందరూ రుణాలను మంజూరు చేయాలని, ఎలాంటి అలసత్యం వహించరాదని కోరారు. బ్యాంకర్లు విద్యారంగాన్ని ప్రాధాన్యతగా తీసుకొని రుణాలు మంజూరు చేయడం వలన విద్యార్థులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున బ్యాంకర్లు నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే తగు స్థాయిలో విద్యార్థులకు రుణాలు ఇస్తున్నారని ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా లక్ష్యం మేరకు రుణాలు అందించాలని పిలుపునిచ్చారు. సత్యవేడు నియోజకవర్గం బిన్ కండ్రిగ మండలం కోవనూరులో బ్యాంకు ఏర్పాటు చేయాలని నేడు జరిగిన డీసీసీ మీటింగులో బ్యాంకర్లకి సూచించారు. శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ ద్వారా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం నిత్యం వేల సంఖ్యలో భక్తులు ప్రయాణిస్తుంటారని వారి సౌలభ్యం అక్కడ ఏటిఎం ఏర్పాటు చేయవలసినదిగా ఎంపీ గురుమూర్తి కోరారు.

## వైద్య విద్య కళాశాలలో ఉద్యోగాలు

### ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా.మల్లికార్జున్



**వికారాబాద్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరడం జరిగిందని ప్రభుత్వ వైద్య విద్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఒప్పంద పద్ధతి ప్రకారం ల్యాబ్ అసిస్టెంట్ 15, డాటా ఎంట్రీ ఆపరేటర్ 7, రేడియో గ్రాఫిక్ టెక్నీషియన్ 3, సిటీ స్కాన్ టెక్నీషియన్ 3, ఈసీజీ 2, అనస్తిషియ టెక్నీషియన్ 4, ధోబి 4, ఎలక్ట్రీషియన్ 2, ప్లంబర్ 1, డ్రైవర్ హెవీ వెహికల్ 1, థియేటర్ అసిస్టెంట్ 4, గ్యాస్ ఆపరేటర్ 2, వాడు బాయ్ 4. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరడం జరిగిందని వెల్లడించారు. వైద్య కళాశాల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 27,28,30వ తేదీలలో వైద్య విద్య కళాశాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వివరించారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల నిమిత్తం సంబంధిత వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రచారం



**మెదక్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** ఆదిలాబాద్, కరీంనగర్, నిజామా బాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్యాడ్యుయేట్లు తనను ఆదరించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు. మంగళవారం మెదక్ లోని తెలంగాణ గురుకుల పాఠశాల, ప్రభుత్వ హై స్కూల్ జూనియర్,డిగ్రీ కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.34 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉన్న తాను వేలాది మంది విద్యార్థుల బంగారు భవిష్య త్కు బాటలు వేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర వాళ్ల స్కూళ్లు, కళాశాలలకు దీటుగా తెలంగాణ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించినట్లు వివరించారు. విద్యా ర్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలి పారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు బడుగు బలహీన వర్గాల ఉద్యోగాల సంక్షేమానికి వెచ్చిస్తానని వెల్లడించారు. తమ విద్యాసంస్థల ద్వారా ఏటా 40 వేల మంది విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందిస్తు న్నామని తెలిపారు. తమ కళా శాలల్లో చదివిన విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు.మేధావి వర్గం నుంచి వచ్చిన తనకు ఎమ్మె ల్సీగా అవకాశం ఇవ్వాలని కోరారు.



## ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్

### హైదరాబాద్ సిపి సివి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ ఆథారిటీ వారు ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివిఆర్ అని తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని న్యాయ స్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివాదాలు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు మొదలైన వాటికి సంబంధించిన పెండింగ్ కేసులను సామరస్యంగా పరిష్కరించేందుకు ఈ లోక్ అదాలత్ ను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున కక్షి దారులందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను పరిష్కరించుకోవాలని సిపి సూచించారు. ఈ లోక్ అదాలత్ లో కేసు పరిష్కారం ద్వారా మీ యొక్క సమయము,డబ్బులు ఆదా చేసుకోగలరని కోరారు.

## బాలాపూర్ గణేషుని... హుండీ ఆదాయం 18 లక్షలు

### పోలీస్ అధికారులకు సన్మానం



**బాలాపూర్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గణేషుని మండపంలో ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు సుమారు 18 లక్షల 6 వేల రూపాయలు సమర్పించినట్లుగా తెలిపారు. హుండీని మంగళవారం కమిటీ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో లెక్కించినట్లుగా తెలిపారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు, ఉత్సవాలు చివరివరకూ ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన బాలాపూర్ సీఐ భూపతి, డిఐ మధు, ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ప్రతిరోజూ మంత్రులు, వీఐపీలు, రాజకీయ నాయకులు, భగవంతుణ్ణి దర్శించుకోవడానికి వచ్చినప్పుడు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ లక్ష్మారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్, జల్పల్లి మున్సిపల్ కమిషనర్లు, బల్దియా చాంద్రాయణ గుట్ట సిబ్బంది ఉత్సవసమితి ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

## తూప్రాన్‌లోని చెరువుల సర్వే

### తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి



**తూప్రాన్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** హెచ్ఎండిఏ పరిధిలోని మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్‌లోని, మనోహరబాద్ మండలం 105 చెరువులకు గాను 77చెరువులు, తూప్రాన్ మండలంలోని 138 చెరువులకు గాను 93 చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ పరిధులను నిర్వచిస్తూ గతంలో ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయడం జరిగింది, ఈ ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసిన చెరువుల తుది నోటిఫికేషన్ కోసం హెచ్ఎండిఏ శాఖ జారీచేసిన చెరువు మ్యాప్ ల ఆధారంగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎఫ్టిఎల్ బఫర్ పరిధులను స్పష్టంగా నిర్వచిస్తూ పరిధిలోకి వస్తున్న పట్టాధారుల వివరాలు నమోదు చేస్తూ సంయుక్త సర్వే చేపట్టినారు. ఇప్పటివరకు తూప్రాన్ మండలంలోని 23 చెరువుల తుది నోటిఫికేషన్ కోసం సర్వే పూర్తి చేయడం జరిగింది. మనోహరబాద్ మండలంలో 22 చెరువుల తుది నోటిఫికేషన్ సర్వే పనులు పూర్తి అయినవి. మిగిలిన చెరువుల సర్వేను త్వరలో పూర్తి చేయుటకు అధికారులు ముమ్మరంగా పనులను పరిశీలించారు. మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు సూచనల మేరకు సర్వే పనులను ఆర్ డి ఓ జయచంద్రరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొంటూ సర్వే పనులలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు సర్వే పనులను సమీక్షించారు.

# రేవంత్ రెడ్డి దృష్టికి రేషన్ డీలర్ల సమస్యలు

- రేషన్ డీలర్ల హామీల అమలుకు కృషి
- పటాన్ చెరు ఎమ్మెల్యే, రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం




**పటాన్‌చెరు, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాది మంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాఘ నీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఐదు వేల రూపాయల గౌరవ వేతనం, క్వింటాలకు 300 రూపాయల కమిషన్ అందించాలని కోరుతూ త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీలర్ల సంఘం అధ్యక్షులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు. హామీల అమలు అనంతరం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రెండు లక్షల మందితో విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేస్తానని అన్నారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, ప్రతి రేషన్ డీలర్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, కరోనా సమయంలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు తిరిగి రేషన్ దుకాణాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వంభర్, వివిధ జిల్లాల నుండి సుమారు పది వేల మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు.

## రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష





**మేడ్చల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయుచున్న సందర్భంగా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టరు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట్ ఎయిర్ పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టరు సూచించారు. నల్సార్ యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కీసర ఆర్డిఓను సూచించారు. రోడ్ల మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. నల్సార్ యూనివర్సిటి అధికారులను సమన్వయం చేస్తుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే భారత రాష్ట్రపతి తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు కలెక్టర్ గౌతమ్ చేశారు. ఈ సమావేశంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, అర్ అండ్ బి జిల్లా అధికారి శ్రీనివాసులు, పోలీసు, వైద్య, విద్యుత్తు, పర్యాటక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### భగవంతుని చెంతకు చేర్చే...

## మోక్ష సాధనం భాగవతం

### ముగిసిన భాగవత సప్తాహం





**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** భక్తున్ని భగవంతుని చెంతకు చేర్చే మోక్ష సాధనం భాగవతమని, కష్టసుఖాలకు అతీతమైన తీరాన్ని చేరడానికి భాగవత సారం అమృత ప్రాయమని ప్రముఖ అష్టావధాని కవిరాజు గంగుల నాగరాజు అన్నారు. విశ్రాంత తెలుగు ఆచార్యులు సరసకవి డాక్టర్ వైష్ణవ వేంకట రమణమూర్తి ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం కేంద్రంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగవతసప్తాహంలో భక్తి రసాన్ని ప్రవహింప చేశారు. ఏడు పదుల వయసులో భాగవత సప్తాహం చేసి నేటి ధార్మిక సమాజానికి గొప్ప సందేశం స్ఫూర్తి అందించారని కొనియాడారు. భాగవత సప్తాహం కార్యక్రమంలో ప్రతిరోజు 150 మందికి పైగా భక్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో భాగవతాన్ని విని, జన్మ తరించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భాగవత సప్తాహ కార్యక్రమం రుక్మిణి కళ్యాణంతో ముగిసింది. ఇటువంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో నిర్వహించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మం భక్తి ఛానల్ ఆధ్యాత్మిక ప్రవచకులు పోలేపల్లి రమాదేవి, ఉపాధ్యాయ సంఘాలు, రమణమూర్తి శిష్యులు మాధవ రావు, రామకృష్ణ, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్య తృప్త దాస్, చాటకొండ శ్రీనివాసులు, సుధాకర్ రావు, సంజీవ, విప్ర నారాయణ, కృష్ణమూర్తి పుల్లయ్య, నాగరాజు ప్రసాదు, నాగేంద్ర ప్రసాద్, రమాదేవి ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు సుజాత, శ్రీదేవి, లలిత స్వాతి, రాణి, సప్న విజయలక్ష్మి, లక్ష్మీదేవి, వెంకట సుబ్బమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### హొంగార్డుల సమస్యలపై...

## మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

- మరణిస్తే ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడంలేదు
- ఎస్.పి.ఏ 2017 ఉత్తర్వులను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి
- హొంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల అశోక్



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖకు అనుబంధంగా విధులు నిర్వహిస్తున్న హొంగార్డుల కష్టాన్ని గుర్తించి, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర హొంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల అశోక్ కోరారు. హొంగార్డుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కి, హొంగార్డ్స్ చైర్మన్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. హొంగార్డులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు అనేకమంది అధికారులకు ప్రజా ప్రతినిధులకు హొంగార్డుల ప్రధాన సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. చాలామంది హొంగార్డులు అనారోగ్య కారణాలతో మరణిస్తున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయ సహకారాలు అందడం లేదన్నారు. కావున ఆరోగ్య భద్రతా కార్డు సౌకర్యం కల్పించడంతో పాటు మరణించిన పదవి విరమణ పొందిన హొంగార్డు కుటుంబాలకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ ఎస్.పి.ఏ 2017 ఉత్తర్వులను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కేవలం వేతనంపై ఆధారపడే కిందిస్థాయి ఉద్యోగులైన హొంగార్డులు అనేక బందోబస్తు డ్యూటీలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సమర్థమైంతమైన విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తమ కష్టాన్ని గుర్తించి ప్రతి నెల గౌరవ వేతనం సకాలంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్, ఉపాధ్యక్షులు మహమ్మద్ తాహిర్, హనుమంత్ రెడ్డి, పిఆర్ఓ రాజేందర్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ మోహన్ నాయక్, హైదరాబాద్ సిటీ హొంగార్డ్స్ ఏడుకొండలు, శ్రీనివాస్ రెడ్డి, సోమనాథ్ మహబూబాబాద్ ప్రెసిడెంట్ జంపయ్య, వరంగల్ కమిషనరేట్ ప్రెసిడెంట్ రమేష్, సైబరాబాద్ హొంగార్డు బొక్క గోపాల్, బాలకృష్ణ, రామ్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డ్రామా జూనియర్స్... సీజన్7 విన్నర్ రాపోలు యోధిత రెడ్డి

- ఉత్కంఠ భరితంగా సాగిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్
- యోధిత రెడ్డిని విన్నర్ గా ప్రకటించిన హీరో తరుణ్
- 10లక్షల నగదు, షీల్డ్ కైవసం చేసుకున్న రాపోలు యోధిత రెడ్డి



**బోడుప్పల్, సెప్టెంబర్24 (నిఘా న్యూస్):** జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ విన్నర్ గా రాపోలు యోధిత రెడ్డి నిలిచింది. జీ తెలుగులో 16 ఎపిసోడ్లతో సాగిన డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ విన్నర్‌ను ప్రముఖ సినీ హీరో తరుణ్ ప్రకటించారు. ఆడియన్స్ కరతాల ధ్వనుల మధ్యన విన్నర్‌గా ప్రకటించిన రాపోలు యోధిత రెడ్డి డ్రామా జూనియర్స్ షీల్డ్ కైవసం చేసుకుంది. షీల్డ్‌తో పాటు రూ.10 లక్షల నగదును కూడా డ్రామా జూనియర్స్ నిర్వహకులు యోధిత రెడ్డికి అందచేయనున్నారు. బోడుప్పల్ నగర పరిధిలోని హేమ నగర్ లో నివాసముంటున్న యోధితా రెడ్డి డ్రామా జూనియర్స్ విన్నర్ గా నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జీ తెలుగులో ప్రసారమవుతున్న 'ప్రేమ ఎంత మధురం' సీరియల్ ఫేమ్ శ్రీరామ్ వెంకట్ యాంకరింగ్ తో చిన్నారులు తమలోని ప్రతిభలో చాటుకున్నారు. కాగా, డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ న్యాయ నిర్ణయతలుగా ప్రముఖ సినీ కథానాయక రోజా రమణి, బలగం చిత్ర దర్శకులు వేణు వ్యవహరించారు. సినీ హీరో తరుణ్ మాట్లాడుతూ చిన్నారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ లో చిన్నారులు అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించారని కొనియాడారు. డ్రామా జూనియర్స్ విన్నర్ యోధిత రెడ్డి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిందని అన్నారు. ఓటమి విజయానికి నాందిగా నిలుస్తుందని, మిగిలిన చిన్నారులు తమలోని ప్రతిభను మరో మారు ప్రదర్శించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జయప్రద, పూర్ణ, ప్రీతి శర్మ, సౌందర్య రెడ్డి, యోధిత రెడ్డి తల్లిదండ్రులు రాపోలు రాజా స్వప్న, ప్రవీణ్ రెడ్డి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.


## పిగ్లీపూర్ గ్రామంలో రైతులపై దాడి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 24(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పిగ్లిపూర్ గ్రామంలో రైతులపై వెంచర్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. పిగ్లిపూర్ గ్రామ రెవెన్యూ సర్వే నం.17 సీలింగ్ భీమిలో వెంచర్ చేస్తుండగా స్థానిక రైతులు వారిని అడ్డుకున్నారు. దీంతో వెంచర్ నిర్వాహకులు రైతులపై కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రైతులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన రైతులను ఆసుపత్రికి తరలించారు. భాదితులు అబ్దుల్లాపూర్ మెట్ పోపిస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

## పిడుగుపాటుతో ఇద్దరు మహిళల మృతి

### తీవ్రంగా గాయపడ్డ మరో ఐదుగురు మహిళలు





**దమ్మపేట, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో పిడుగుపాటుకు ఇద్దరు యువతులు మృతి చెందిన సంఘటన చోటచేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గారం గ్రామంలో కౌలు వ్యవసాయం చేస్తున్న రవిరాజు చేలో పనులకు వెళ్ళిన కూలీల సమీపంలో పిడుగు పడటంతో సున్నం అనూష (18), కట్టం నాగశ్రీ (19) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని హుటాహుటిన సత్తుపల్లిలోని విజేత వైద్యశాలకు తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com